

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 6-2-2026 | పేజీలు: 16

# ఆదిలాబాద్ పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్

- నిర్భయంగా ప్రజలు ఓటు హ క్కును వినియోగించుకోవాలి
- పాల్గొన్న 100 మంది పోలీసు సాయుధ సిబ్బంది
- ప్రశాంతంగా ఎన్నికల నిర్వహ ణ జిల్లా పోలీసుల లక్ష్యం
- అక్రమ మద్యం, డబ్బు, బహు మతులు తరలకుండా పటిష్ట మైన చర్యలు
- ఆదిలాబాద్ వన్ టౌన్ నుండి మొదలై, బొక్కలగుడ, కొలిపు ర, బ్రాహ్మణవాడ, శివాజీ చౌక్, గాంధీ చౌక్, కుమార్ జనతా గ ణేష్ వద్ద నుండి వన్ టౌన్ వద్ద ముగిసింది
- నగదు మద్యం పంపిణీ పై ఎ లాంటి సమాచారం ఉన్నా డ యల్ 100 కు సమాచారం అం దించండి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



15లో

## మహిళల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ మొదటి ప్రాధాన్యత

- జైనథ్ లో మహిళా పోలీసు సి బ్బందికి ప్రత్యేక విశ్రాంతి గది
- ఆసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి
- జైనథ్ పోలీస్ స్టేషన్ పరిశీలన
- పూజా కార్యక్రమాలు నిర్వ హించి నూతన గదిని ప్రారంభించిన మహిళా కానిస్టేబుల్ రూప
- ప్రజా సమస్యలను విపిఓ ద్వా రా పరిష్కరించేలా చేయాలి

నేరాల అదుపునకు ప్రత్యేకంగా గస్తీ తిరుగుతున్న

- రికార్డుల నవీకరణ ఎప్పటిక ప్పుడు జరగాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



12లో



# ఊపందుకున్న బల్దియా పోరూ

టికెట్లు దక్కని ఆశావాహులు రెబల్స్ గా బరిలో  అన్ని పార్టీలకు రెబల్స్ బెడద
మున్సిపల్ కార్యాలయాల పై జెండా ఎగుర వేయదడానికి నేతల తపన
తెల్లవారుజాము నుంచే వీధు ల్లోకి కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పా ర్టీల పోటా పోటీ
మంచిర్యాల కార్పొరేషన్ పై బిజెపి కన్ను

11 లో

# ప్రజల సంక్షేమమే నాధ్యేయం



**నస్పూర్ ఫిబ్రవరి05 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన అగల్ ద్యూటీ రాణి ప్రజల మధ్య విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు."ప్రజల సంక్షేమమే నాధ్యేయం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న రాణికి ప్రజల నుంచి విశేష స్పందనను లభిస్తుంది.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ,వాటి పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని భరోసా ఇస్తున్నారు.ముఖ్యంగా డివిజన్‌లో నెలకొన్న పారిశుధ్య సమస్యలు,డ్రైనేజీ వ్యవస్థలో లోపాలు,మురుగు కాలువల దుస్థితి వంటి మౌలిక సమస్యలపై ఆమె ప్రత్యేక దృష్టి సారిస్తానని భరోసా కల్పిస్తునారు.అధికారంలోకి వస్తే తొలి ప్రాధాన్యతగా ఈ సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నారు.ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్న ప్రజలు అగల్ ద్యూటీ రాణికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.ఆమె సాదాసీదా జీవనం,ప్రజలతో నేరుగా కలిసిమెలిసి మాట్లాడే తత్వం,సమస్యలపై స్పష్టమైన అవగాహన ప్రజలను ఆకర్షిస్తోంది. "మాటలకే పరిమితం కాకుండా చేతల ద్వారా అభివృద్ధి చూపిస్తాను"అన్న ఆమె మాటలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. డివిజన్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని రాణి భావిస్తున్నారు. రహదారుల అభివృద్ధి, తాగునీటి సరఫరా మెరుగుదల, పరిశుభ్రమైన పరిసరాలు, ప్రజలకు అందు బాటులో ఉండే పాలన వంటి అంశాలను తన ప్రాధా న్యాలుగా పేర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు,యువత సమస్యలను ప్రత్యేకంగా పరిగణలోకి తీసుకుంటానని ఆమె చెబుతున్నారు. ఇప్పటికే 36వ డివిజన్‌లో అగల్ ద్యూటీ రాణి గెలుపు నల్లేరి పై నడకగా మారుతుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు."ప్రజల మధ్య నుంచే వచ్చిన నాయకురాలు రాణి" అంటూ ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు.జరగబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించి,డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తారనే నమ్మకం వ్యక్తమవుతోంది.

# ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 'హస్తం' హవా..

13వ వార్డులో గుండా స్నేహ గెలుపు ఖాయం: జువ్వాజీ అనిల్ గౌడ్

**తిర్యాణి ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గుండా స్నేహ శ్యామ్ విజయాన్ని కాంక్షిస్తూ గురువారం ఆర్.ఆర్ కాలనీ, వైయస్సార్ నగర్ కాలనీల్లో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించాయి. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరుతున్నాయని, ఇదే కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు బాటలు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మరియు రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు సామాన్యుడి భారానికి ఉపశమనం కలిగించాయని కొనియాడారు. పేదల కళ్లల్లో ఆనందం చూడటమే ముఖ్యమంత్రి లక్ష్యమని, ప్రభుత్వం చేపట్టిన ఈ అభివృద్ధి పాలన కొనసాగాలంటే మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. 13వార్డు అభ్యర్థి గుండా స్నేహ శ్యామ్ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని, ఆమెను అత్యధిక ఓట్లతో విజయం దిశగా నడిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వార్డులో లభిస్తున్న అపూర్వ ప్రజా స్పందన చూస్తుంటే ప్రతిపక్షాలు డిపాజిట్లు కోల్పోవడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ అధ్యక్షులు ఆత్రం వినోద్ కుమార్, సోమశేఖర్, తిర్యాని మండల అధ్యక్షుడు చిత్తరి సాగర్, రెబ్బెన మండల అధ్యక్షులు కేసరి కిషన్ గౌడ్, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, అనిల్ అన్న యువ సైన్యం సభ్యులు మరియు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు



# పెళ్లి పేరుతో మోసం, మహిళలను లైంగికంగా వేధించే వారిపై కఠిన చర్యలు:ఎస్పీ

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికంగా వేధించిన కేసులో నిందితుడికి కోర్టు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధించిందని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా మరియు సెషన్స్ న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి ఎం.వి రమేష్ ఈ కేసులో విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించినట్లు ఎస్పీ వివరించారు. ఆసిఫాబాద్‌కు చెందిన బాధితురాలిని పెళ్లి చేసుకుంటానని చెప్పి, 2021 జనవరి లో వివాహం చేసుకుందామని నమ్మబలికి, 2020 డిసెంబర్ లో పలుమార్లు లైంగిక దాడి చేసాడు. అనంతరం అతడు వేరే అమ్మాయి ని పెళ్లి చేసుకున్నాడు. ఈ ఆరోపణలపై బొమ్మన ప్రశాంత్ పై కేసు నమోదైందని తెలిపారు. ఈ కేసులో ప్రశాంత్‌ను దోషిగా నిర్ధారించి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధించిందని ఎస్పీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తును ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. అశోక్ సమర్థవంతంగా నిర్వహించారని, న్యాయస్థానంలో ప్రభుత్వ అభియోగం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగన్మోహన్ రావు వాదనలు వినిపించారని ఎస్పీ పేర్కొన్నారు. కేసు విచారణలో ప్రస్తుత ఏఎస్పీ చిత్తరంజన్ , ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వర ప్రసాద్, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామ్‌సింగ్‌ల పర్యవేక్షణ జరిగిందన్నారు. పెళ్లి పేరుతో మోసం చేసి మహిళలను లైంగికంగా వేధించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నితిక పంత్ పేర్కొన్నారు.




# జనరల్ స్థానాలన్నిటిలో బీసీలనే గెలిపించుకుందాం

నరెడ్ల శ్రీనివాస్ ,బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

**మంచిర్యాల, 5, ఫిబ్రవరి ( ప్రజాజ్యోతి):** త్వరలో జరగబోయే, కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో పోటీ చేస్తున్న బిసి అభ్యర్థులనె గెలిపించు కుందాం, జనరల్ స్థానాలంటే బీసీలవే. 50 నుంచి 60 శాతం మ బీసీల ఓట్లు ఉంటాయి మన ఓట్లు మనకే వేసుకొని జనరల్ స్థానాలు కైవసం వేసుకోవాలని బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.బీసీ సమాజ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ, మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికల్లో జనరల్ స్థానాలైనా30 డివిజన్ లలో బీసీలు పోటీలో ఉన్నారన్నారు. అక్కడ బీసీలే నిర్ణయాత్మక శక్తులుగా ఉంటారు కాబట్టి గెలుపు సునాయసమన్నారు. మొన్న జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఏ విధంగా అయితే జనరల్ స్థానాలలో మెజార్టీ స్థానాలు బీసీలు గెలిచారో అదే విధంగా బీసీలందరూ ఓటు చైతన్యంతో త్వరలో జరగబోయే మంచిర్యాల కార్పొరేషన్, మునిసిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుపిచుకొని బీసీలు తమ సత్తా చాటాలని నరెడ్ల శ్రీనివాస్ కోరారు. జనరల్ స్థానాలు అంటే అగ్రవర్ణాల స్థానాలు కావని అవి బీసీలవే అని మంచిర్యాల తొలి కార్పొరేషన్ లో మెజారిటీ సభ్యులు బీసీ లు ఉండి అభివృద్ధిలో కీలకంగా ఉంటూ భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా బీసీలు అందరూ ఐకమత్యంతో ముందుకెళ్లి రాజ్యాధికారాన్ని సాధించే దిశలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షులు బొలిశెట్టి లక్ష్మణ్ జిల్లా నాయకులు పొట్టాల మల్లేష్ బిసి సమాజ్ మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుతోట పద్మా దేవి, నాయకులు చెవుల సురేష్, బండారు రాందాస్, దితరులు పాల్గొన్నారు..

# కల్లు గీత శిక్షణా శిబిరం

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05 ప్రజా జ్యోతి :** గౌడ గీతా వృత్తి రక్షణ కోసం కొమరం భీం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గౌడగీత వృత్తి శిక్షణ శిబిరంలో గౌడ యువతరం తన కులవృత్తిని కాపాడుకోవడానికి వృత్తి రక్షణ కొరకు తన వంతుగా గౌడ గీతి వృత్తి దీక్ష లో భాగం లాగా వృత్తి శిక్షణ శిబిరంలో పాల్గొని గౌడ గీత వృత్తిని కాపాడాలని తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ చైతన్య ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బైరగోని సతీష్ గౌడ్ ప్రకటనలో తెలిపారు ఇందుకు సంబంధించిన వృత్తిదారులు పాల్గొని విజయవంతం చేసి వృత్తిని కాపాడాలని కోరారు



# ప్రజల సంక్షేమం కోసం నాజీవితం అంకితం



**నస్పూర్ ఫిబ్రవరి05(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో డివిజన్ 4 తరపున ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ(సింహం)గుర్తు తరపున జెల్లీ సతీష్ ప్రజల ముందుకు ఒక స్పష్టమైన దృష్టితో సేవాభావంతో ముందుకు వస్తున్నారు. మాటలకే పరిమితం కాకుండా,ప్రజల నిత్యజీవిత సమస్యలకు పరిష్కారమే లక్ష్యంగా ఆయన ప్రణాళికలు ఉన్నాయి. మహిళల సంక్షేమం కుటుంబానికి భరోసా ఆడపిల్ల పెళ్లి ఖర్చుల కోసం ₹5,000 ఆర్థిక సహాయం, అలాగే ఫించన్ సదుపాయం కోసం కృషి చేయడం జెల్లీ సతీష్ ముఖ్య హామీ.ఆడపిల్ల ప్రసవ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రసవ ఖర్చులకు ₹5,000 సహాయం అందించే విధానాన్ని అమలు చేయాలనే సంకల్పం ఆయనది.యువతకు ఉద్యోగాలు స్వయం ఉపాధికి మార్గం.యువత జాబ్ కోసం తిరగకుండా, ఉద్యోగాలు సృష్టించే దిశగా అడుగులు వేయాలన్నదే లక్ష్యం.యువతకు జాబ్ వేద, ఓన్ బిజినెస్ కోసం ఎం.ఎస్.ఎం.ఈ లోన్లు అందేలా ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసి కృషి చేయనున్నారు.మహిళలకు శిక్షణ స్వావలంబనకు బాట మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే శిక్షణ అవసరం.అందుకే కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్లు,కుట్టు మిషన్, బ్యూటీ ట్రైనింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి,మహిళలను స్వయం ఉపాధి వైపు నడిపించే ప్రణాళిక ఉంది.మౌలిక సదుపా యాలు సమస్యల నివారణ,తాగునీటి సమస్యల పరిష్కారం అవసరమైన చోట్ల బోర్లు,డ్రైనేజ్ సిస్టమ్ మెరుగుదల, ప్రతి వీధిలో సీసీ కెమెరాలు,స్ట్రీట్ లైట్లు ఏర్పాటు, ప్రజల భద్రత,ఆరోగ్యానికి అవసరమైన మౌలిక చర్యలు. ఆరోగ్యం శుభ్రమైన వాతావరణం 6నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపులు,ప్రజల ఆరోగ్యం కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు. పొల్యూషన్ నియంత్రణ కోసం గ్రీన్ కోరిడార్, చెట్ల నాటడం. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవ నానికి ఇవి బాటలు. భద్రత ప్రజల ప్రశాంతత,గోతులు, వీధి కుక్కల సమస్యల నివారణకు తగిన చర్యలు తీసుకుని ప్రజల భద్రతను కాపాడడం. అలాగే ఎవరైనా మృతి చెందితే,వారి కుటుంబానికి ₹5,000 ఆర్థిక సహాయం అందించి కష్టకాలంలో అండగా నిలవడం.మాట కాదు సేవే రాజకీయం జెల్లీ సతీష్ రాజకీయాన్ని అధికారం కోసం కాకుండా,ప్రజాసేవ కోసం చేయాలనుకుంటున్నారు.

# ఎస్టిపిపి సేవా సమితిలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభం

**మంచిర్యాల, 5, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** సింగరేణి సేవా సమితి, ఎస్టిపిపి ఆధ్వర్యంలో గురువారం ప్లాంట్ ప్రభావిత గ్రామ మహిళలకు ఉచిత కంప్యూటర్ డి.టి.పి. శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా (సేవ) (సింగరేణి ఎంప్లాయిస్ వైఫ్స్ అసోసియేషన్ ) అధ్యక్షురాలు శ్రీమతి సిహెచ్. శివకుమారి- చిరంజీవి సేవా (సేవ) గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి ఆశ-నరసింహ రావు హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. అలాగే గౌరవ అతిథులుగా ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి, జిఎం (పిసిఎస్) అండ్ (ఓ,ఎం) ఎం. మదన్ మోహన్ గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా సేవా అధ్యక్షురాలు శివకుమారి- చిరంజీవి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ, సింగరేణి సేవా సమితి ద్వారా ప్లాంటు ప్రభావిత గ్రామాల యువత, మహిళల కోసం అనేక రకాల ఉపాది శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటివరకు టైలరింగ్, బ్యుటిషియన్, ఫాషన్ డిజైనింగ్ వంటి శిక్షణా తరగతులను అందిచామని, మెజారిటీ యువత కోరిక మేరకు మొదటి సారి ఇక్కడ కంప్యూటర్ డి.టి.పి. శిక్షణా తరగతులు ప్రారంబిస్తున్నామని తెలిపారు. మహిళలు ఇటువంటి ఉపాది శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని తమ జీవితంలో పైకి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం గత 2024-25



సంవత్సరంలో టైలరింగ్ మరియు ఫాషన్ డిజైనింగ్ లో శిక్షణ పూర్తిచేసుకుని, ఖాది గ్రామోద్యోగ్- హైదరాబాద్ వారు నిర్వహించిన పరిక్షలలో ఉత్తిర్ణులైన వారికీ సర్టిఫికెట్లు అందచేయడం జరిగింది. కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు శ్రీమతి శివకుమారి- చిరంజీవి, గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి ఆశ-నరసింహ రావు, లేడీస్ క్లబ్ సెక్రెటరి శ్రీమతి నిలిమా పంతుల, ఈడి సిహెచ్. చిరంజీవి, జిఎం (పిసిఎస్) అండ్ (ఓ,ఎం)ఎం. మదన్ మోహన్, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ పంతులా, ఏఐటియూసి అసిస్టెంట్పిట్ సెక్రెటరీ జోగు పర్వయ్య, డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, సింగరేణి సేవా సమితి(ఎస్ ఎస్ఎస్) కో-ఆర్డినేటర్ శ్రీమతి అరుణ, కంప్యూటర్ శిక్షకులు రాజ్ కుమార్, ఇతర అధికారులు మహిళలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణులు బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలి.

**జన్నారం,ఫిబ్రవరి5(ప్రజాజ్యోతి):** గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని తిమ్మాపూర్ సర్పంచ్ గుగ్లావత్ సంగీత రవి నాయక్ , కార్యదర్శి మేక లావణ్య సూచించారు. గురువారం తిమ్మాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1లో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణీ బాలింతలకు గుడ్లు పౌష్టికాహారం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 నుంచి 5 ఏళ్ల లోపు పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ



కేంద్రాలకు పంపించి, వారి శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జాడి సంజీవరాణి, వార్డు సభ్యులు శంకర్, మల్లేష్, ఆయా గుండ మమత, గర్భిణీలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు..



# ప్రజల నేటి మౌనం భవిష్యత్ అంధకారానికి నాంది

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి05(ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు. ఆ హక్కు సరిగ్గా వినియోగించబడినప్పుడు సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుంది.అదే నిర్లక్ష్యానికి గురైతే,ప్రజల జీవితాలే అంధకారంలోకి జారిపోతాయి.నేడు మనం చూస్తున్న పరిస్థితి ఇదే.మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర (ఇండిపెండెంట్) అభ్యర్థులు కూడా రంగంలోకి దిగారు.ప్రతి డివిజన్లో ప్రజల గడప తడుతూ, “మాకే మీ అమూల్యమైన ఓటు వేయాలి” అంటూ అభ్యర్థనలు చేస్తున్నారు. మాటలతో,హామీలతో, లాలనలతో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి.కానీ ఇక్కడే ఒక ముఖ్యమైన ప్రశ్న ఉత్పన్నమవుతోంది.ఈ అభ్యర్థులకు నిజంగా మన డివిజన్ సమస్యలపై అవగాహన ఉందా?ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల గురించి వారు తెలుసుకున్నారా?గెలిచిన తరువాత ప్రజల కోసం నిలబడే ధైర్యం, చిత్తశుద్ధి వారికి ఉందా? దురదృష్టవశాత్తు,ఈ ప్రశ్నలను అడగాల్సిన ప్రజలే మౌనంగా ఉన్నారు.అభ్యర్థిని ప్రశ్నించకుండా,వారి గతాన్ని పరిశీలించకుండా, కేవలం మాటల మాయలో పడి ఓటు వేయడానికి సిద్ధపడుతున్నారు. ఈస్తబ్దత,ఈనిర్లక్ష్యం,రేపటి మన జీవితాలకు తీవ్రమైన దుష్పరిణామాలను తెచ్చిపెట్టే ప్రమాదం ఉంది.ఓటు అనేది సాధారణ విషయం కాదు. అది ఒక వజ్రాయుధం.ప్రజల చేతుల్లో ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం. ఆ ఆయుధాన్ని స్థిరత్వం లేని, బాధ్యత లేని,ప్రజల పట్ల కనీస అవగాహన లేని అనామకుల చేతికి అప్పగిస్తే, తర్వాత కాలంలో బాధపడాల్సి వచ్చేది ప్రజలే. నేడు వేసిన తప్పు ఓటు,రేపటి అభివృద్ధిని అడ్డుకుంటుంది.మన డివిజన్ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీలు మాత్రమే కాదు. తాగునీరు,విద్య,ఆరోగ్యం,పారిశుధ్యం,భద్రత, ఉపాధి వంటి రాజ్యాంగం కల్పించిన మౌలిక అవసరాలు ప్రతి పౌరుడికి న్యాయంగా అందాల్సిందే. ఈఅవసరాలను ప్రభుత్వ స్థాయిలో సాధించేందుకు పోరాడగల,ప్రజల గొంతుకగా నిలబడగల నాయకుడిని మనమే ఎంపిక చేయాలి.

# గల్ఫ్ కార్మికుడు చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందచేత.

**జన్నారం,ఫిబ్రవరి5(ప్రజాజ్యోతి):** జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గొర్రె శాంతయ్య బతుకు దెరువు కోసం అప్పులు చేసి కువైట్ వెళ్లి నానా ఇబ్బందులు పడ్డాడు. అక్కడ సరైన పని, జీతం లేకపోవడంతో స్వదేశానికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డాడు.గొర్రె శాంతయ్య కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్యకు తెలుపగా ,ఆయన టి జి డబ్ల్యు డబ్ల్యు సి కువైట్ శాఖ సంయుక్త కార్యదర్శి పందిరి నర్సయ్యకు సమాచారం అందించి గొర్రె శాంతయ్యను స్వదేశానికి పంపేలా కృషి చేశారు. అప్పుల పాలైన గొర్రె శాంతయ్య స్వదేశానికి వచ్చిన తర్వాత అనారోగ్య పాలవడంతో ఆయన చికిత్స నిమిత్తం తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ సంస్థ మరియు సభ్యుల ఆధ్వర్యంలో గురువారం రోజున రూపాయలు 19,700 ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన గొర్రె శాంతయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగాల వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ కమిటీ కార్యదర్శి గజ్జెల్లి ఇజ్రాయిల్, రేషవేణి లచ్చన్న, సంతపురి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



## వీర హనుమాన్ స్వామి విగ్రహ ఆవిష్కరణ,ప్రతిష్ఠకు సిద్ధమైన సరండి గ్రామం

- అత్యంత భక్తిశ్రద్ధల నడుమ సరండిలో వీర హనుమాన్ విగ్రహ ఆవిష్కరణ,ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు
- ఆధ్యాత్మిక శోభతో సరండిడవీర హనుమాన్ విగ్రహ ఆవిష్కరణ,ప్రతిష్ఠకు ముహూర్తం
- భక్తుల సందడి మధ్య సరండిలో ఘనంగా వీర హనుమాన్ విగ్రహ ఆవిష్కరణ,ప్రతిష్ఠ
- తప్పకుండా హాజరై భక్తులతో కలిసి పాల్గొంటాం:గుర్నులే నారాయణ
- అందరూ ముఖ్య అతిథిగా ఆహ్వానితులే:సర్పంచ్ మొహర్లే బాపూజీ

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ పరిధిలోని సరండి గ్రామ శివారులో పురాతన కాలం నుంచి దైవసాన్నిధ్యంగా పూజలందుకుంటున్న అపురూప వీర హనుమాన్ శిలాపలక విగ్రహాన్ని గ్రామంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన వీర హనుమాన్ దేవాలయంలో ఈ నెలలో ఘనంగా ఆవిష్కరించి ప్రతిష్ఠించేందుకు గ్రామ పెద్దలు విస్తృత ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. ఈ రమణీయమైన కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహంతో పాటు భక్తి పరిమళాన్ని మరింత విస్తరింపజేస్తుందని భక్తులు విశ్వసిస్తున్నారు. గ్రామ శివారులోని దైవాను రాగి చెట్టు పొరల్లో కొలువై ఉన్న ఈ వీర హనుమాన్ శిలాపలక విగ్రహానికి విశేషమైన చారిత్రక ప్రాధాన్యత ఉందని గ్రామ పెద్దలు చెబుతున్నారు. తరతరాలుగా గ్రామస్తులు ఈ శిలాపలక విగ్రహాన్ని దైవంగా భావిస్తూ నిత్య పూజలు నిర్వహిస్తూ వచ్చారని, తమ కష్టకాలాల్లో ఆంజనేయ స్వామి అనుగ్రహంతో అనేక సమస్యల నుంచి విముక్తి లభించిందని వారు విశ్వాసంతో పేర్కొంటున్నారు.ఈ దైవసాన్నిధ్యాన్ని మరింత ఘనంగా నిలిపేందుకు గ్రామంలో ప్రత్యేక దేవాలయాన్ని నిర్మించి, విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమానికి మాలి రాష్ట్ర సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణను ముఖ్యఅతిథిగా హాజరవ్వాల్సిందిగా గ్రామస్తులు భక్తి భావంతో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భక్తి ప్రేమతో మాట్లాడి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేయగా, కార్యక్రమానికి తప్పకుండా హాజరై భక్తులతో కలిసి పాల్గొంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విగ్రహ ఆవిష్కరణ, ప్రతిష్ఠ సందర్భంగా ఉదయం నుంచే ప్రత్యేక అభిషేకాలు, వేద మంత్రోచ్చారణతో పూజలు,



హోమాలు నిర్వహించనున్నారు. అనంతరం అత్యంత శుభ ముహూర్తంలో వీర హనుమాన్ స్వామి విగ్రహ ఆవిష్కరణ, ప్రతిష్ఠ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ సందర్భంగా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించడంతో పాటు, తీర్థ ప్రసాదాల పంపిణీ కూడా చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు, మహిళలు, యువకులు, వృద్ధులు తండోపతండాలుగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ పుణ్యకార్యక్రమంలో పాల్గొని ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందే అవకాశం ఉందని నిర్వాహకులు పలువురు భావిస్తున్నారు. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ దీపాలు, రంగురంగుల అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేయడంతో పాటు, ఆలయ పరిసర ప్రాంతాల్లో శుభ్రత పనులు, భక్తుల సౌకర్యార్థం తాగునీరు, నీడ, భద్రతా ఏర్పాట్లను కూడా ముమ్మరంగా చేస్తున్నారు. ఈ విగ్రహ ఆవిష్కరణ, ప్రతిష్ఠ కార్యక్రమం గ్రామంలో ఐక్యతను, సామరస్యాన్ని మరింత బలపరుస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. తరతరాల భక్తి సంప్రదాయానికి ఇది మరింత బలాన్నిస్తుందని, యువతలోనూ ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పవిత్ర ఘట్టాన్ని ప్రతి భక్తుడు దర్శించి, వీర హనుమాన్ స్వామి కృపతో సుఖశాంతులు పొందాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.కార్యక్రమంలో మాలి రాష్ట్ర సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ,సర్పంచ్ బాపూజీ, గ్రామ పటేల్ మేంఘుజీ,రమేష్, సురేబాన్, నాందేవ్, పాండురంగ్, ఉప సర్పంచ్ జీవన్,గౌరయ్య పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీపీ

**మంచిర్యాల, 5, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్ల్స్ హై స్కూల్‌లోని 59,60 డివిజన్ల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్‌తో కలిసి గురువారం ప్రత్యక్షంగా సందర్శించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడి పరిసరాలను సమీక్షించి,శాంతి భద్రతల పరంగా తీసుకోవాల్సిన పలు సూచనలను గుర్తించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అవసరమైన అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. ప్రజలు భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించే వాతావరణం కల్పించడానికి, పోలింగ్ రోజు ఎలాంటి అక్రమాలు, ఉద్రిక్తతలు చోటుచేసు కోకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఓటరు భయభ్రాంతులు లేకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీస్ తరపున అన్ని భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, చట్టవిరుద్ధ చర్యలు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని కమిషనర్ హెచ్చరించారు. స్థానిక ప్రజలకు,అన్ని పార్టీల కార్యకర్తలకు శాంతి భద్రతలు, చట్టపరమైన నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**లి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 4,ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):** 2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11 న జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు బుధవారం నిర్వహించినశిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, 2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిశాక తీసుకో వలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మినహాయింపు కోరినట్లయితే ఆమోదించడం జరుగుతుందని, మిగతా వారికి అత్యవసర ఆరోగ్య పరిస్థితులు, ఇతర ఇబ్బందులు తలెత్తితే తప్ప పోలింగ్ విధులలో మినహాయింపు ఉండదని అన్నారు. 11 న పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13 న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.౦ఈ కార్యక్రమంలో మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ అన్వేష్, మాస్టర్ ట్రైనర్ హరిప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మన వార్డుకు మంచి పాలన కాంగ్రెస్‌తో సాధ్యం: ఆత్రం సుగుణక్క

**ఆసిఫాబాద్, టౌన్, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 15వ వార్డులో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క గారు నియోజకవర్గం ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆత్రం సుగుణక్క గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని పేర్కొన్నారు. 15వ వార్డులో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్‌ను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన సూచించారు.



# "ఒక ఫోన్ కాల్ ఒక మెసేజ్ చాలు"

- భయం వీడండిడ ఫిర్యాదు చేయండిడ మహిళల భద్రతకు భరోసా అండగా రామగుండం షీ టీమ్స్
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



మంచిర్యాల, 5, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):ఒక ఫోన్ కాల్ చేయండిడ ఒక మెసేజ్ పంపండి. భయం వీడండిడ ధైర్యంగా ఫిర్యాదు చేయండి. మహిళలు, బాలికల భద్రతకు భరోసాగా, అండగా రామగుండం షీ టీమ్స్ ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో మహిళలు,బాలికల భద్రత కోసం షీటీమ్స్ నిరంతరంగా సేవలు అందిస్తున్నాయని గురువారం సిపి తెలిపారు .పోలీస్ శాఖపై,షీ టీమ్స్‌పై నమ్మకం,భరోసాతో మహిళలు,బాలికలు తమపై జరుగుతున్న వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయడానికి ముందుకు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల జోన్‌లో ఒక షీ టీమ్, పెద్దపల్లి జోన్ పరిధిలో రెండు షీ టీమ్స్ పనిచేస్తున్నాయిని, మహిళలు, బాలికలు, పిల్లలను ఎవరు అయినా వేధిస్తే వెంటనే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు.

షీ టీమ్ వాట్సాప్ నంబర్: 6303923700

పెద్దపల్లి జోన్ షీ టీమ్: 8712659386

మంచిర్యాల జోన్ షీ టీమ్: 8712659385 అని

అదేవిధంగా డయల్ 100కు కాల్ చేయవచ్చని సూచించారు. మహిళలు,బాలికలు సురక్షిత ప్రయాణం కోసం ట్రావెల్ -సేఫ్ యాప్‌ను వినియోగించుకో వాలని కోరారు.జనవరి నెలలో షీ టీమ్స్ చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలిపారు. జనవరి నెలలో షీ టీమ్స్‌కు మొత్తం 56 ఫిర్యాదులు అందాయని, ఖఅందులో 13 ఫిర్యాదులు రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్, డయల్ 100 ద్వారా, ప్రత్యక్షంగా పెద్దపల్లి, మంచిర్యాల షీ టీమ్ కార్యాలయాలకు అందాయన్నారు. 43 రెడ్ హ్యాండెడ్ కేసులు డీకాయ్ ఆపరేషన్లలో నమోదు అయ్యాయని,

అందిన 13 ఫిర్యాదులపై

ఎఫ్ఐఆర్ నమోదు 01,

పెటీ కేసులు 08,

కౌన్సిలింగ్ 04 అనుభవించారు.

మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని ప్రజా ప్రదేశాలు, పార్కులు, షాపింగ్ మాల్స్ తదితర ప్రాంతాల్లో షీ టీమ్స్ డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 43 మందిని పట్టుకున్నామని వీరిపై పెటీ కేసులు నమోదు చేసి, కౌన్సిలింగ్ ఇచ్చి, తల్లిదండ్రుల సమక్షంలో హెచ్చరించిన్నట్లు తెలిపారు. 43 రెడ్ హ్యాండెడ్ కేసుల వివరాలలోపెటీ కేసులు02 కౌన్సిలింగ్35, కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించినవి 06 అని అన్నారు.

# రాగి చెట్టు నీడలో మొదలైన విశ్వాసం

- ఆలయ ఘంటల్లో మార్మోగనున్న తరతరాల ప్రార్థన
- తరతరాల నమ్మకానికి ఆలయ రూపం
- రాళ్లతో కాదు, విశ్వాసంతో నిర్మితమైన దేవాలయం
- గ్రావ శివారులోని శిలడ గ్రామ హృదయంలో దేవుడు
- వాంకిడి మండల మాజీ జెడ్పిటిసీ డా.అజయ్ కుమార్,వివిధ శాఖల అధికారులకు:ఆహ్వాన దీపిక
- అందరూ ఆహ్వానితులే:సర్పంచ్ బాపూజీ



ఆసిఫాబాద్, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి): కాలం ఎంత మారినా, తరతరాల విశ్వాసానికి మాత్రం కాలబంధం ఉండదు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామ శివారులోని ఒక నిశ్శబ్ద మూలలో, దైవాను రాగి చెట్టు పొరల్లో కొలువై ఉన్న వీర హనుమాన్ శిలాఫలక విగ్రహం అలాంటి అచంచల విశ్వాసానికి ప్రతీక. ఆ శిలలో చెక్కిన రూపం కాదుడ అది గ్రామస్తుల నమ్మకం, ఆశ, ఓదార్పు. వర్షాలు కురిసిన రోజుల్లోనూ, కష్టాలు ముంచుకొచ్చిన క్షణాల్లోనూ, రైతు గుండెల్లో భయం పుట్టిన వేళల్లోనూ ఆ రాగి చెట్టు కింద నిలబడి, మౌనంగా చేతులు జోడించిన అనేక తరాల కథలు ఈ శిలలో నిక్షిప్తమై ఉన్నాయి. మాటలేకుండా భక్తులను విన్న ఆ శిలాఫలక, కాలం మారినా గ్రామాన్ని విడిచిపెట్టలేదు.అలాంటి దైవసాన్నిధ్యానికి ఇప్పుడు నూతన గౌరవం దక్కనుంది. తరతరాలుగా గ్రామ శివారులో నిలిచిన వీర హనుమాన్ శిలాఫలక విగ్రహాన్ని గ్రామ హృదయంలో నిర్మించిన దేవాలయంలో ఘనంగా ఆవిష్కరించి, ప్రతిష్ఠించేందుకు సరండి గ్రామం సిద్ధమవుతోంది. ఇది కేవలం విగ్రహ ప్రతిష్ఠ కాదుడ గ్రామ ఆత్మను, విశ్వాసాన్ని, ఐక్యతను ఒకే చోట ముద్రించే మహోత్సవం. గ్రామ పెద్దల మాటల్లో చెప్పాలంటే మా కష్టాల్లో ఆంజనేయ స్వామి మా వెంట నడిచారు.పంట నష్టపోయిన వేళల్లో, అనారోగ్యపు దుఃఖంలో, కుటుంబ సమస్యల్లో ఆ శిల ముందు వెలిగించిన దీపాలే వారికి ఆశను ఇచ్చాయట. ఆ విశ్వాసమే ఈరోజు దేవాలయ రూపంలో నిలిచింది.ఈ పవిత్ర ఘట్టానికి వాంకిడి మండల మాజీ జడ్పిటీసీ డా. అజయ్ కుమార్,వివిధ పలు శాఖల అధికారులు ముఖ్య అతిథిగా హాజరుకావడం గ్రామానికి మరింత గౌరవాన్ని తీసుకొస్తుందని భక్తులు భావిస్తున్నారు. ఆయన కూడా గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు చెప్పడం, ఈ కార్యక్రమానికి బలాన్నిస్తోంది.విగ్రహ ఆవిష్కరణ రోజు ఉదయం నుంచి వేద మంత్రోచ్చారణలు, అభిషేకాలు, హోమాలతో గ్రామం మేల్కొననుంది. ఆలయ ఘంటల మోగుడు, మంత్రాల నాదం మధ్య అత్యంత శుభ ముహూర్తంలో వీర హనుమాన్ స్వామి ప్రతిష్ఠ జరుగనుంది. ఆ తరువాత అన్నదానంతో, తీర్థప్రసాదాలతో భక్తుల మధ్య పంచుకోనున్నది కేవలం ఆహారం కాదుడఆత్మీయత ఈ వేడుక సరండిలో మరోసారి ఒక నిజాన్ని గుర్తుచేస్తోంది. దేవాలయాలు రాళ్లతో కాదు, విశ్వాసంతో నిర్మించబడతాయి. ఈ ప్రతిష్ఠ గ్రామంలో ఐక్యతను మరింత బలపరుస్తుందని, యువతలోనూ ఆధ్యాత్మిక చైతన్యాన్ని నాటుతుందని గ్రామ పెద్దలు ఆశిస్తున్నారు.



## గ్రామ పాలనాధికారుల మండల అధ్యక్షుడిగా రాజన్న

జన్నారం, ఫిబ్రవరి5(ప్రజాజ్యోతి): ఖజన్నారం మండల గ్రామ పాలనాధికారుల సంఘాన్ని గురువారం రోజున మండల జిపిఓల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పాలనాధికారుల సంఘం మండల అధ్యక్షుడిగా కవ్వాల్ గ్రామ పాలనాధికారి బలుసు రాజన్న, ఉపాధ్యక్షులుగా బాదం పెల్లి జిపిఓ దుంపల ప్రదీప్ కుమార్, కోశాధికారిగా కిష్టాపూర్ జిపిఓ నడిగోటు కవిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గము మరియు మండల జీపీవోలు అంతా కలిసి ఇంచార్జి తహసిల్దార్ రామ్మోహన్, ఆర్ఐ భానుచందర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ధర్మారావుపేట్ యువత మానవత్వం

– ప్రమాదానికి గురైన వ్యక్తికి రూ. 38 వేల ఆర్థిక సాయం

దండేపల్లి,ఫిబ్రవరి05(ప్రజాజ్యోతి) ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకోవడానికి కులమతాలకు అతీతంగా ధర్మారావుపేట్ గ్రామం ఏకమైంది. గ్రామానికి చెందిన మామిడి రమేష్ కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి కిందపడటంతో తీవ్ర గాయాలపాలై, కోలుకోలేని స్థితికి చేరుకున్నారు. రమేష్ కుటుంబ పరిస్థితిని గమనించిన గ్రామ యువత, 'ధర్మారావుపేట్

## మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలి.

జన్నారం,ఫిబ్రవరి5(ప్రజాజ్యోతి)

ప్రతి ఒక విద్యార్థి మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానంలో ఉండాలని రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ అన్నారు. జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర కరిమల కళాశాలలో వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. వీడ్కోలు వేడుకల సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు, పలు కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉన్నత చదువుల కోసం విద్యార్థులు కళాశాల నుండి వెళ్తున్న విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించి ఉన్న ఊరికి, కన్న తల్లిదండ్రులకు, కళాశాలకు, యజమాన్యానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్ దాసరి రంజిత్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదివే పిల్లలు చెడు దారిలో వెళ్లకుండా, అలాగే ఇంటర్మీడియట్ తర్వాత ఏ విధంగా ముందుకు వెళ్లాలో విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్, జయరాణి హై స్కూల్ ప్రిన్సిపల్ మధుసూదన్, రాఘవేంద్ర లిటిల్ హన్స్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



# మంచిర్యాల జిల్లా మున్సిపల్ సమరండ ప్రజల తీర్పు ఎవరికి శిక్ష?

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :** మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలా కనిపిస్తున్నాయా? లేక రాజకీయ నాటకంగా మారాయా? అన్న ప్రశ్నే ఈరోజు గల్లీ గల్లీ వినిపిస్తోంది. కండువాల రంగులు మారుతున్నాయి గానీ, ప్రజల జీవితం మారుతోందా? అన్న సందేహం మాత్రం అలాగే ఉంది.ఁఅధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ "మా వారినే గెలిపించండి" అంటూ ప్రభుత్వ బలాన్ని చూపిస్తోంది. కానీ అధికారమే గెలుపుకు హామీ కాదు అన్న సత్యాన్ని చరిత్ర పదేపదే నిరూపించింది. హామీలు కాగితాలకే పరిమితమైతే, సంక్షేమం ప్రచారానికి మాత్రమే ఉపయోగపడితే ప్రజలు తీర్పు చెప్పకుండా ఉండరు. ఇక బీఆర్ఎస్ పార్టీ "గత అభివృద్ధి"ని గుర్తు చేస్తోంది. కానీ ప్రజలు అడుగుతున్నది గతం కాదుడ ఈరోజు సమస్యలకు పరిష్కారం. మున్సిపాలిటీల్లో నీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక అంశాలు ఎవరి పాలనలో ఎలా ఉన్నాయన్నదే ఓటు బరువును నిర్ణయించనుంది. ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తున్న విషయం ఏంటంటే పార్టీల మధ్య పోటీ కన్నా, ప్రజల సహనం పరీక్షకు గురవుతోంది. గల్లీ గల్లీకి వచ్చి ఓటు అడిగే నాయకులు ఎన్నికల తర్వాత కూడా అదే గల్లీల్లో కనిపిస్తారా? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలదే. కాంగ్రెస్‌కు ఇది అధికార అహంకారానికి పరీక్ష. బీఆర్ఎస్‌కు ఇది రాజకీయ ఉనికికి పరీక్ష. ఇద్దరూ గెలుపు లెక్కల్లో మునిగిపోయారు గానీ,




ఓటమి పాఠాన్ని గుర్తించడంలో వెనుకబడ్డారు. ప్రజలు ఈసారి పార్టీ గుర్తును కాదు పనితీరును తూకం వేస్తున్నారు. అభ్యర్థి మాటలకు కాదు అతని నడకకు విలువ ఇస్తున్నారు. ఈ మున్సిపల్ ఎన్నికలు ఎవరి ఖాతాలో ఎన్ని సీట్లు పడతాయన్నది కాదు అసలు విషయం. ప్రజల తీర్పు ఎవరికీ హెచ్చరికగా, ఎవరికీ గుణపాఠంగా మారుతుందన్నదే అసలైన ఫలితం. మంచిర్యాల జిల్లా ఓటరు మౌనంగా ఉన్నాడ కానీ ఆ మౌనమే ఈసారి రాజకీయాలను కుదిపేసే తీర్పుగా మారే అవకాశముంది. జిల్లాలో ఎవరిది పై చేయి అవుతుందో వేచి చూడాల్సిందే

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన శిక్ష తప్పదు:ఎస్పీ

**అక్రమంగా విద్యుత్ తీగ బిగించి వ్యక్తి మృతి కేసులో నలుగురికి 7 ఏళ్ల కఠిన కారాగార శిక్ష**

**30 వేల జరిమానా విధించిన ఆసిఫాబాద్ సెషన్స్ కోర్టు**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):** అక్రమంగా విద్యుత్‌ను వినియోగించి వన్యప్రాణుల వేటకు ఉచ్చు ఏర్పాటు చేసి ఓ వ్యక్తి మృతికి కారణమైన కేసులో నలుగురు నిందితులకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.30,000 జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ ప్రధాన జిల్లా సెషన్స్ న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి ఎం.వి రమేష్ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ గురువారం తెలిపారు.ఎస్పీ వివరాల ప్రకారం.. చింతలమానేపల్లి మండలం రవింద్రనగర్1 గ్రామానికి చెందిన శ్రీరామ్ మండల్, రూప్‌కుమార్ మండల్, రామ్ మండల్, కీనా మండల్ 2018 సెప్టెంబర్ 15 రాత్రి వన్యప్రాణుల వేట ఉద్దేశంతో నిందితులు విద్యుత్ లైన్ నుంచి అక్రమంగా విద్యుత్‌ను తీసుకుని, పొలంలో చిన్న కర్రల సహాయంతో భూమిపై బిగింపు తీగను ఉంచారు. అదే గ్రామానికి చెందిన



సుకుముర్ రాయ్ రాత్రి సమయంలో ఆ మార్గంలో వెళ్తూ విద్యుత్ తీగను తాకడంతో తీవ్రంగా గాయపడి, ఆస్పత్రికి తరలిస్తుండగా 2018 సెప్టెంబర్ 16 అర్ధరాత్రి మృతి చెందాడు. ఫిర్యాదిదారు శీలరాయ్ ( సుకుముర్ రాయ్ యొక్క భార్య) ఇచ్చిన పిర్యాదు మేరకు చింతల మానే పల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసారు. ఈ ఘటనలో

# అభివృద్ధి నినాదంతో ప్రజల్లోకి అగల్ డ్యూటీ రాణి!

**నస్పూర్ ఫిబ్రవరి04(ప్రజాజ్యోతి ):** ఁంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అగల్ డ్యూటీ రాణి బరిలోకి దిగారు.కాంగ్రెస్ పార్టీ జెండాను భుజస్కందలపై మోస్తూ,అభివృద్ధే ధ్యేయంగా ప్రజల ముందుకు వచ్చిన ఆమెకు డివిజన్ ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఓ సోదరీగా,ఓ ఆడబిడ్డగా తనకు అవకాశం కల్పించాలని ఆమె ఓటర్లను కోరుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న అగల్ డ్యూటీ రాణి,స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ ప్రజలతో మమేకమవుతున్నారు.ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ,తాగునీటి సమస్యలు,పారిశుధ్య లోపాలపై ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆవేదనను గమనించి,వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తానని ఆమె హామీ ఇస్తున్నారు. డివిజన్ అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వచ్చిన అగల్ డ్యూటీ రాణి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను తీసుకువస్తానని తెలిపారు.యువతను స్వయం ఉపాధి వైపు నడిపించేలా శిక్షణ కేంద్రాలు, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే పథకాలను అమలు చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఆమె,డివిజన్‌లో ఆధునిక సదుపాయాలతో కూడిన లైబ్రరీ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని వెల్లడించారు.చదువుకునే విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం,పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు అవసరమైన వసతులు కల్పిస్తానని భరోసా ఇచ్చారు.ప్రచారంలో భాగంగా నిర్వహించిన సమావేశాలు,పాదయాత్రల్లో మహిళలు,యువత,వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ఆమెకు మద్దతు ప్రకటిస్తున్నారు. నిజాయితీ, సేవాభావంతో పనిచేస్తానన్న ఆమె మాటలకు ఆకర్షితులైన ప్రజలు ఆమెకు నీరాజనం పడుతూ ఆశీర్వాదాలు అందజేస్తున్నారు.



# ప్రజల సహకారంతోనే టీబీ రహిత సమాజం సాధ్యం.

**లక్షెట్టిపేట ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి) :** ప్రజల సహకారంతోనే టీబీ రహిత సమాజం సాధ్యమని వెంకట్రావుపేట వైద్యిధికారి డాక్టర్ సతీష్ కుమార్ అన్నారు . బుధవారం చందారం గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .. ప్రజలందరి సహకారంతో త్వరలోనే టీబీ రహిత భారతదేశం దిశగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. లక్షెట్టిపేట మండలం లోని కొత్తూర్ గ్రామాన్ని టీబీ రహిత గ్రామంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా రెండవ విడత కార్యక్రమంలో అనుమానితులందరికీ పోర్టబుల్ మోబైల్ ఎక్స్ రే ద్వారా ఎక్స్ రే పరీక్షలు నిర్వహించి టీబీ నిర్ధారణ చేసినట్లు తెలిపారు. గత మూడు రోజుల నుండి కొత్తూర్, దౌడెపల్లి, తిమ్మాపూర్ గ్రామాలలో క్యాంపులు నిర్వహించి 265 మందికి ఎక్స్ రే పరీక్షలు 80 మందికి తెమడ పరీక్షలు, 200 మందికి షుగర్, బీపి తోపాటు సాధారణ పరీక్షలు నిర్వహించి మందులను అందజేసినట్లు డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సూపర్ వైజర్లు శోభ, టీబీ సూపర్ వైజర్ సురేష్, ఎంఎల్ హెచ్ పి లు సుమలత, అక్షయ, హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్ అహ్మద్, ఏఎన్ఎం యేసువర, మరియు ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

# మహిళా సంఘాల శాశ్వత వేదికకు శ్రీకారం

**కెరమెరి, ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి:** నూతనంగా మంజూరైన గ్రామైక్యా మహిళా స్వయం సహాయక సంఘ భవన నిర్మాణానికి బుధవారం కెరమెరి గ్రామంలో సర్పంచ్ పెందోర్ ఆనందరావు గారు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెందోర్ ఆనందరావు గారు మాట్లాడుతూ, మహిళా స్వయం సహాయక సంఘాలు మరియు సమాఖ్యలకు శాశ్వత వేదికగా ప్రభుత్వం రూ.10 లక్షల వ్యయంతో సొంత భవనాలను నిర్మించనుందని తెలిపారు. ఈ భవనాన్ని మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఉత్పత్తుల విక్రయం మరియు ప్రదర్శన కేంద్రంగా వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, వీవో ప్రెసిడెంట్ తానుబాయి, సీసీ ధన్ రాజ్, వివోఏ రమేష్, నాయకులు వికార్, రాంచందర్, ముజిబ్, రాథోడ్ సుదర్శన్, రఘునాథ్, ఆఫ్జాల్‌తో పాటు మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా ముమ్మర ప్రచారం

**చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి**

**సురేఖ ప్రేమ్ సాగర్ రావు**



మంచిర్యాల, 5, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఈ క్రమంలో 47వ డివిజన్‌లో బొల్లం భీమయ్య, 50వ డివిజన్‌లో గట్టు స్రవంతిస్వామి, 33వ డివిజన్‌లో ఎంబడి కుమార్ స్వామి, 4వ డివిజన్‌లో అగండి రాజేష్, 5వ డివిజన్‌లో బత్తుల స్వప్న, 7వ డివిజన్‌లో వేల్పుల రవీందర్ లు తమ తమ డివిజన్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ, వారి గెలుపే పట్టణ అభివృద్ధికి మార్గమని, కాంగ్రెస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కార్పొరేటర్ అభ్యర్థులందరినీ 'చేతి' గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం, పట్టణానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# సీనియర్ సిటిజన్ల సమస్యలపై కేంద్రానికి ఐశకౌన్ వినతిపత్రం

మంచిర్యాల, 5,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి): దేశవ్యాప్తంగా సీనియర్ సిటిజన్ల హక్కులు, సంక్షేమం కోసం పోరాడుతున్న ఆల్ ఇండియా సీనియర్ సిటిజెన్స్ కాన్ఫెడరేషన్ (ఐశకౌన్) కేంద్ర ప్రభుత్వానికి గౌరవప్రదమైన విజ్ఞప్తి చేసింది. గౌరవనీయులైన ప్రధాని, ఆర్థిక మంత్రులను ఉద్దేశించి సీనియర్ సిటిజన్ల తరపున తమ ఆందోళనలను వెల్లడించింది.

ప్రధాని నాయకత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, అంతర్జాతీయంగా ఐఎంఎఫ్ వంటి సంస్థలు కూడా దీనిని గుర్తిస్తున్నాయని ఐశకౌన్ ప్రశంసించింది. అయితే అదే సమయంలో దేశం వేగంగా వృద్ధ జనాభా దిశగా వెళ్తోందని, దీనిని నీతి ఆయోగ్ ఇప్పటికే హెచ్చరించిందని గుర్తు చేసింది. సీనియర్ సిటిజన్లకు తక్షణ విధానపరమైన, ఆర్థిక పరమైన మద్దతు అవసరమని తెలిపింది.

1, ఫిబ్రవరి,2026 న ప్రవేశపెట్టిన ఆత్మనిర్భర్ యూనియన్ బడ్జెట్లో సీనియర్ సిటిజన్లపై అవసరమైన సూచనలకు ప్రాధాన్యం ఇవ్వలేదని, దీని వల్ల దేశవ్యాప్తంగా లక్షలాది వృద్ధులు నిరాశకు గురయ్యారని ఐశకౌన్ తెలిపింది. ఈ విషయంలో కేరళ ప్రభుత్వం ముందుండి చూపిన మార్గం ప్రశంసనీయమని, కేరళ 'ఎల్డర్ సెన్సిటివ్ బడ్జెట్' దూరదృష్టి, బాధ్యతకు నిదర్శనమని అభినందించింది.

సీనియర్ కేర్‌పై జాతీయ స్థాయిలో చర్యలు తీసుకోకపోతే, అది సామాజికంగా, ఆర్థికంగా దేశానికి భారీ నష్టాన్ని కలిగిస్తుందని హెచ్చరించింది. అలాగే, కోవిడ్ కాలంలో నిలిపివేసిన రైల్వే రాయితీలు పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతో కాలంగా ఉందని, కోవిడ్ ఇప్పుడు గతమైందని స్పష్టం చేసింది.

ఈ యూనియన్ బడ్జెట్‌లో సీనియర్ సిటిజన్లకు సంబంధించిన స్పష్టమైన, గట్టి ప్రతిపాదనలు చేర్చాలని ఐశకౌన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

"సబ్కా సాథ్ సబ్కా వికాస్" అనేది అన్ని వయస్సులకూ వర్తించాలని కాన్ఫెడరేషన్ స్పష్టం చేసింది.

# కలెక్టరేట్‌లో కలెక్టర్ హరిత ఆకస్మిక తనిఖీలు

ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సముదాయంలో ఉన్న వివిధ శాఖల కార్యాలయాలను గురువారం జిల్లా కలెక్టర్ కె. హరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాండ్స్ అండ్ సర్వే విభాగంలో ఫీల్డ్ చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న రాకేష్ అనే ఉద్యోగి, తన స్థానంలో ఒక ప్రైవేటు వ్యక్తితో విధులు చేయిస్తున్న విషయం కలెక్టర్ సాక్షిగా బయటపడింది. దీంతో సంబంధిత అధికారులను వివరణ కోరారు. అదేవిధంగా మరో కార్యాలయంలో పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుగుతుండటంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. లైట్లు స్విచ్ ఆఫ్ చేయడానికి సమయం లేకపోతే తనకు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే తానే వచ్చి ఆపుతానని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటీవల నర్సింగ్ కాలేజీ తనిఖీ సమయంలో వార్డెన్ వినోద అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్‌ను వదిలి వెళ్లడంతో పాటు బాధ్యతారహితంగా వ్యవహరించిన విషయం కలెక్టర్ దృష్టికి రావడంతో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పరిపాలనపై ప్రత్యేక దృష్టి సారించిన హరిత, క్షేత్రస్థాయిలో సమగ్ర సమాచారాన్ని సేకరిస్తూ ప్రక్షాళన చర్యలు చేపడుతున్నారు. బాధ్యతలు స్వీకరించిన 15 రోజుల వ్యవధిలోనే పరిపాలనలో మార్పులకు శ్రీకారం చుట్టడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. కలెక్టర్ తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే కలెక్టర్ పర్యటన వివరాలు ముందుగానే కొందరు అధికారులకు చేరుతున్నాయనే సమాచారం ఉండటంతో, తనిఖీలకు సంబంధించిన లీకేజీపై కూడా నిఘా అవసరమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది





# భూసేకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

**లి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల, 5,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): జిల్లాలోని కోటపల్లి మండల పరిధిలో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా ముంపుకు గురయ్యే భూముల సేకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్డీఓ శ్రీనివాస్ రావుతో కలిసి భూసేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ ప్రభావంతో కోటపల్లి మండలంలోని దేవులవాడ, అర్జునగుట్ట, రావులపల్లి, రాపనపల్లి గ్రామాలకు చెందిన భూములు ప్రభావితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో భూసేకరణ ప్రక్రియను పూర్తిస్థాయిలో, నిబంధనల ప్రకారం సక్రమంగా అమలు చేయాలని సూచించారు. అర్హులైన రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ మేయర్ అభ్యర్థిగా గాజుల ముఖేష్ గౌడ్



మంచిర్యాల, 5, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ మేయర్ అభ్యర్థిగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ ను బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రేమేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి లు బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

# చింతల మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల యు, డి,ఐ,ఎస్, ఈ.,సంబధించిన సమాచారం ఇవ్వాలని....

చింతలమానేపల్లి:ఫిబ్రవరి 05,(ప్రజాజ్యోతి). ప్రతినిధి.: కొమరంభీమ్ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లిమండలం లోని ప్రభుత్వ పాఠశాలల యు, డి, ఐ, ఎస్, ఈ, ఆర్టీ ఐ యాక్ట్ 2005..ప్రకారం 4(4)సెక్షన్,,మండలంలోని ప్రభుత్వ పాఠశాలల యు, డి, ఐ, ఎస్, ఈ. సమాచారం ఆర్టీ ఐ చట్టం 2005.యాక్ట్ ప్రకారం సమాచారం ఎం, ఈ, ఓ ను, జిల్లా ఆర్టీ ఐ సహాయ కార్యదర్శి,కుమ్మరి లింగయ్య,ఇవ్వాలని కోరుతూ,పేర్కొన్నారు.

# దుబ్బపల్లిలో శరవేగంగా అభివృద్ధి పనులు



జైపూర్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి : జైపూర్ మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దుబ్బపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో మురుగునీరు ఇండ్ల పరిసరాల్లో నిలవకుండా ఉండేందుకు గురువారం రోజున ప్రత్యేక చర్యలు చేపట్టారు. స్థానిక సర్పంచ్ జాడి లక్ష్మి, ఉప సర్పంచ్ మాల్కారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో డ్రైనేజీ కాలువలను శుభ్రం చేసే పనులు ప్రారంభించారు. ఈ చర్యలతో గ్రామంలో పారిశుధ్య సమస్యలు తగ్గే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాడి లక్ష్మి మాట్లాడుతూ, ప్రజలు తమ ఇళ్ల చుట్టూ చెత్తాచెదారం, మురుగునీరు పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యంగా జీవించాలంటే పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవడం అత్యంత అవసరమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుమల, వార్డు సభ్యులు కుమ్మరి వెంకటేష్, ఉప సర్పంచ్ మాల్కారి రాజ్‌కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేష్‌తో పాటు ఇతర వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల ప్రక్రియ వేగవంతం చేయాలి

- జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచా లకులు చాతరాజుల దుర్గాప్రసాద్



మంచిర్యాల, 5, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లాలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు అందించే ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి 100 శాతం ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వసతి గృహాల సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థుల వివరాల నమోదును తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థుల కుల, ఆదాయ ధ్రువపత్రాల నమోదు ప్రక్రియను మీ-సేవ కేంద్రాల ద్వారా వేగవంతం చేసి రెండు రోజులలో తహసిల్దార్ కార్యాలయాల ద్వారా జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల పేర్లపై బ్యాంకు ఖాతాలు తెరిపించడం, ఆధార్ కార్డుల బయోమెట్రిక్ అప్‌డేట్, బ్యాంకు ఖాతాలకు మొబైల్ నంబర్ అనుసంధానం పూర్తి చేయాలని తెలిపారు. ఉపకార వేతనాల వివరాల నమోదు ప్రక్రియను మూడు రోజులలో 100 శాతం పూర్తి చేయాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వసతి గృహాల్లో పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, వార్షిక పరీక్షలకు హాజరయ్యే 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు ప్రశాంత్, ధర్మానంద్ గౌడ్, షెడ్యూల్డ్ కులాల వసతి గృహ సంక్షేమ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 5వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాం

బిఆర్ఎస్ అభ్యర్థి రజిత



రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి): క్యాతనపల్లి మున్సిపాలిటీ 5వ వార్డు అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గడ్డం రజిత,రవీందర్ తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి ఆశీర్వదించాలని ఆమె వార్డు ప్రజలను కోరారు. గురువారం 5వ వార్డులో గడపగడపకు ప్రచారం నిర్వహించిన సందర్భంగా గడ్డం రజిత మాట్లాడుతూ, తాను నిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవకురాలిగా పనిచేస్తానని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 5వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తూ, అన్ని మౌలిక సదుపాయాలతో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

## ముల్కల్ల గ్రామంలోని ప్రసిద్ధ స్వయంభూ శ్రీ జయదుర్గ అమ్మవారి ఆలయంలో నేడు ప్రత్యేక పూజలు

మంచిర్యాల, 5, ఫిబ్రవరి ట( ప్రజా జ్యోతి ): మంచిర్యాల జిల్లా మంచిర్యాల లోని ముల్కల్ల గ్రామంలోని ప్రసిద్ధ స్వయంభూ శ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ గురువారం భక్తులకు తెలియజేసింది. నేడు ఉదయం 4 గంటలకు అభిషేకం, ఉదయం 7 గంటలకు అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, సహస్రనామ పుష్పార్చన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అనంతరం ఉదయం 8 గంటలకు దివ్య హారతి, ఉదయం 9 గంటలకు లక్ష్మీ హోమం ను నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు అమ్మవారికి నైవేద్య నివేదన, మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు నక్షత్ర హారతి జరుగనున్నాయి. అలాగే సాయంత్రం 6.30 గంటలకు కుష్మాండ హారతి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులుకావాలని ఆలయ కమిటీ మనవి చేసింది.



## ఐ ఎన్ టి ఆర్, ఏ ఈ ఈ ఉదయసింగ్, హౌసింగ్ ఏ ఈ కొటాల షఃబీదిన్ఆధ్వర్యంలో...

చింతలమానేపల్లి:ప్రజాజ్యోతి)ప్రతినిధి: కొమరంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా కొటాల మండలముపరిధిలోని,తాటిపల్లి గ్రామ పంచాయితీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బడగే సంతోష్,ఉప సర్పంచ్ దోశీగ్రే కేశవ్ రావులకు, ఐ ఎన్ టి ఆర్ -ఏ ఈ ఈ ఉదయ్ సింగ్,హౌసింగ్ ఏ.ఈ -కొటాల షఃబీదిన్, గ్రామ పంచాయితీ కార్యాలయం తాటిపల్లి లో సన్మానించారు. ఇట్టి కార్యక్రమం పంచాయితీ కార్యదర్శి టి. అనూష మేడం గ్రామ కరోబారి, వాల్ ఆపరేటర్ శ్రవణ్,ఇందిరమ్మ కమిటి సభ్యులు, గవుడే హనుమంతు, రౌత్ రాందాస్, ఎల్ములే దత్తు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే మున్సిపాలిటీ అభివృద్ధి: పల్లె శ్రీదేవి,రాజు



రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి): క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే పట్టణ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని 18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పల్లె శ్రీదేవి, రాజు అన్నారు. గురువారం 18వ వార్డు పరిధిలో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు.వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పన, నిలిచిపోయిన అభివృద్ధి పనులు వేగవంతం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఓటర్లకు వివరించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

## ప్లాంట్ లో మహిళలకు ఉచిత కంప్యూటర్ డీటీపీ శిక్షణ



జైపూర్, ఫిబ్రవరి 5: ప్రజా జ్యోతి: జైపూర్ మండలంలోని సింగరేణి సేవా సమితి ఎస్టీపీపీ ఆధ్వర్యంలో ప్లాంట్ ప్రభావిత గ్రామాల మహిళల కోసం ఉచిత కంప్యూటర్ డీటీపీ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని సేవా సింగరేణి ఎంప్లాయిస్ వైఫ్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సిహెచ్. శివకుమారి చిరంజీవి ,అధ్యక్షురాలు ఆశ నరసింహ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళల ఉపాధి నైపుణ్యాల అభివృద్ధే లక్ష్యంగా ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడీ సిహెచ్. చిరంజీవి, జీఎం (పిసిఎస్ ఓఎం) ఎం. మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల టీఆర్ఎస్ ప్రయాణానికి ముగింపు.. కాంగ్రెస్‌లో నాగరాజు చేరిక

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి ప్రజా జ్యోతి:** రాపర్తి నాగరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత 25 సంవత్సరాలుగా టీఆర్ఎస్ పార్టీలో పనిచేసిన ఆయన, మాజీ టౌన్ ప్రెసిడెంట్‌గా సేవలందించారు. తెలంగాణ ఉద్యమం మొదటి నుంచే ఉద్యమకారుడిగా క్రియాశీలకంగా వ్యవహరించిన నాగరాజు, పార్టీలో నమ్మకంగా పనిచేసినా తగిన గుర్తింపు, న్యాయం జరగలేదన్న భావనతో టీఆర్ఎస్‌ను వీడినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నచ్చడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో 11వ వార్డు



కాంగ్రెస్ అభ్యర్థి రాపర్తి కార్తీక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

# సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదు

**మంచిర్యాల, 5, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఓసిపిలో గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక కీలక సమస్యలను ప్రస్తావించినప్పటికీ, యాజమాన్యం ఇప్పటివరకు ఏ ఒక్క సమస్యకూ పరిష్కారం చూపకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని గుర్తింపు సంఘం నేతలు శుక్రవారం తెలిపారు సరైన సమయంలో కార్మికులకు అందించాల్సిన లెదర్ షూస్, వాటర్ బాటిల్స్, సిఎంపీఫ్ చిట్టీలు, యంత్ర పరికరాల స్పేర్స్‌తో పాటు ఇతర భద్రతా (సేఫ్టీ) పరికరాలు సరఫరా చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ఇది కార్మికుల ప్రాణ భద్రతకు కూడా తీవ్రమైన ప్రమాదంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా, అధికారుల మధ్య సరైన సమన్వయం లేకపోవడం కారణంగా ఉత్పత్తి, ఉత్పాదకతపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. యాజమాన్యం తాము పాటించాల్సిన కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌ను విస్మరిస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. ప్రతీ



సమస్యపై “మాకు ఎమ్మెల్యేలు, ఎంపీల నుంచి ఫోన్లు వస్తున్నాయి” అంటూ వారి పేర్లు ప్రస్తావిస్తూ, కార్మిక సమస్యలను పక్కన పెట్టడం అనుచితమని అన్నారు. ఈ పరిస్థితుల్లో యాజమాన్యపు మొండి వైఖరికి నిరసనగా ఈరోజు నిర్వహించిన మైన్స్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించినట్లు గుర్తింపు సంఘం ప్రకటించింది. కార్మిక సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే, భవిష్యత్తులో మరింత కఠినమైన పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని యాజమాన్యానికి హెచ్చరిక చేసింది.

# మధ్యాహ్న భోజన కార్మికుల గళం వినిపించాలి

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటాం: సీఐటీయూ**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):** పాఠశాలల్లో పిల్లల ఆకలి తీర్చేందుకు రోజూ వంట మంట రాజేసే మధ్యాహ్న భోజన పథకం కార్మికుల జీవితాలు మాత్రం అనిశ్చితిలోనే కొనసాగుతున్నాయని సీఐటీయూ జిల్లా సహాయక కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఇవో అధికారికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమాచారి మాట్లాడుతూ, 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను కుదించే విధంగా ఉన్నాయని విమర్శించారు. 2025 నవంబర్ 21న జారీ చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పేదలకు ఉపాధి కల్పించే ఎంజీఎన్ఆర్ఈజీఏ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. పిల్లల కోసం పనిచేస్తున్న మహిళా కార్మికులకు కనీస గౌరవం, భద్రత లేకుండా జీవించాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. గుర్తింపు కార్డులు, ప్రోసీడింగ్ ఆర్డర్లు లేకుండా సంవత్సరాల తరబడి పనిచేస్తున్నారని, అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు వారిని మానసికంగా కుంగదీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథక నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే నిర్ణయం కార్మికుల ఉపాధికి ముప్పుగా మారిందని అన్నారు. స్కీమ్



వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని, కేంద్ర స్కీమ్లకు బడ్జెట్ తగ్గించకుండా గుడ్లకు అదనపు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలలకు ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని తెలిపారు. ఈ డిమాండ్ల పరిష్కారానికి జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కృష్ణమాచారి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ కాగజ్‌నగర్ మండల కార్యదర్శి అల్లే ప్రవంతి, మండల నాయకులు బోగే నాగలక్ష్మి, అనంతోజు సౌందర్య, మట్టపర్తి లక్ష్మీ, వాసంశెట్టి రాణి, కోట స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్**

**మంచిర్యాల, 5, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** రాబోయే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను పురస్కరించుకుని 34, 45, 59వ డివిజన్లలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ గురువారం ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయన, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, మళ్లీ పట్టణాభివృద్ధి కోసం బిఆర్ఎస్‌కే అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేతి పంపు కు మరమ్మత్తులు



**తిర్యాణి ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి ):** రొంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రామచందర్ గూడ లో గురువారం సర్పంచ్ సిడం కృష్ణారావు ఆదేశాల మేరకు ఉప సర్పంచ్ పెందుర్ వనిత బోర్వెల్ కు మరమ్మత్తులు నిర్వహించారు గ్రామ ప్రజలు గతంలో బోర్ వెల్ చెడిపోయి నాన్న ఇబ్బందులు ఎదుర్కొన్నారని గత పాలకులు పట్టించుకోకపోవడం వల్ల నీటి సమస్య ఏర్పడి ఇబ్బందులకు గురి అయ్యామని ప్రజలు గ్రామపంచాయతీ సర్పంచ్ కి తెలుపగా సమస్యను వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చూశారని గ్రామ ప్రజలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సీపీ పర్యవేక్షణ

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించి పర్యవేక్షించారు.



ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతిభద్రతలు కాపాడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు స్వేచ్ఛగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ రమేష్, రామకృష్ణాపూర్ ఎస్సై శ్రీధర్ పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్లకు బ్రేక్! రియల్ ఎస్టేట్ రంగంలో నిశ్శబ్దం!

**మంచిర్యాల రూరల్ ఫిబ్రవరి05(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అనంతరం జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యకలాపాలపై ఎన్నికల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.ముఖ్యంగా వ్యవసాయేతర భూములు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లు గణనీయంగా తగ్గుముఖం పట్టినట్టు సమాచారం. మంచిర్యాల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో గతంలో రోజుకు ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు కలిపి సుమారు 100వరకు ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరిగేవని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు.మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి పరిస్థితి పూర్తిగా మారిపోయిందని వారు వ్యాఖ్యానిస్తున్నారు.ఎన్నికల బరిలో రియల్ ఎస్టేట్ పెద్దలు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలువురు బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి దిగడం,ఎన్నికల ప్రచారంలో నిమగ్నం కావడంతో రిజిస్ట్రేషన్లపై ప్రభావం పడిందని సమాచారం. వ్యాపారుల దృష్టి మొత్తం ఎన్నికలపైనే ఉండటంతో లావాదేవీలు నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది.రోజుకు 50 రిజిస్ట్రేషన్లే కష్టమే ఎన్నికల నోటిఫికేషన్ ముందు రోజుకు వందకు పైగా రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా,ప్రస్తుతం రోజుకు 50 ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరగడమే కష్టంగా మారిందని స్థానికులు,డాక్యుమెంట్ రైటర్లు పేర్కొంటున్నారు. కొనుగోలుదారులు కూడా ఎన్నికల అనంతరం పరిస్థితి ఎలా ఉంటుందో వేచి చూసే ధోరణి అవలంబిస్తున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ ఆదాయంపై ప్రభావం రిజిస్ట్రేషన్లు



తగ్గడం వల్ల ప్రభుత్వానికి వచ్చే స్టాంప్ డ్యూటీ,రిజిస్ట్రేషన్ ఫీజుల ఆదాయంపై కూడా ప్రభావం పడే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలు పూర్తయ్యాక పరిస్థితి మళ్లీ సాధారణ స్థాయికి చేరుకుంటుందని అధికారులు భావిస్తున్నారు.

**ఎన్నికల తర్వాత పునరుజ్జీవనం!**

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాత రియల్ ఎస్టేట్ రంగం మళ్లీ ఊపందుకుంటుందని వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అప్పటి వరకు మాత్రం మంచిర్యాల రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిసరాల్లో కనిపిస్తున్న ఈ నిశ్శబ్దం కొనసాగనున్నట్లు కనిపిస్తోంది.

# సింగరేణి నల్ల సూర్యుల కరుణ ఎవరి వైపు..?

**మంచిర్యాల, 5, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 13 న మున్సిపాలిటీలో మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నికలు జరగబోతున్నాయి. కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు, ఈ పార్టీల గుర్తుపై పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థుల ప్రచారం హో రేత్తిపోతోంది. వ్యాపారస్తులు, ప్రజల తో పాటు నల్ల సూర్యుడుగా పిలవబడే సింగరేణి కార్మికుల ఉద్యోగుల ఓట్లు ఏ ఎన్నికల్లో కూడా కిలకం కానున్నాయి. కొత్తగూడెం నుంచి బెల్లంపల్లి వరకు ఉన్న ఈ కార్మికులు, వారి కుటుంబాల ఓట్లు ఎవరికి పడనున్నాయని ఆసక్తి పెరుగుతున్నాయి. చాలా చోట్ల వీరి ఓట్లు అభ్యర్థి గెలుపులో కీలకం కానున్నాయి దాంతో మున్సిపల్ ఎన్నికల పరిధిలోకి వచ్చే సింగరేణి కార్మికులు వారి కుటుంబాలతో కలిసి నివసించే కార్మిక వాడల్లో వివిధ పార్టీల నాయకులతోపాటు , ఈ రాజకీయ పార్టీలకు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు కూడా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఒకసారి కార్మికుల సంఖ్యను గత ఏడాది డిసెంబరు నిరాకర వరకు తీసుకుంటే కొత్తగూడెంలో 25 46, ఇల్లందులో 610, మణుగూరులో 25:48, రామగుండం 1 లో 55 20, రామగుండం టు లో 38 43, రామగుండం 3 లో 42 43, భూపాలపల్లి లో 53 04, బెల్లంపల్లిలో 947, మందమర్రిలో 46 07 ( ఇక్కడ మున్సిపాలిటీ ఎన్నికలు జరగడం లేదు), శ్రీరాంపూర్ ఏరియాలోని గనులు డిపార్ట్మెంటులో అత్యధికంగా 8447, ఎస్ టి పి లో 137 మంది కార్మికులు ఉద్యోగులు ఉన్నారు. వీరిలో అధిక శాతం మున్సిపాలిటీ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లు ఉన్నారు. కాబట్టి వీరికి ఓట్లు కూడా కీలకంగా మారాయి. సింగరేణి కార్మికుల కార్మిక కుటుంబాల ఓట్లను రా పట్టుకోవడానికి వారిని ప్రసన్నం చేసుకోవడానికి వారి సమస్యలపై హామీలను గుప్పిస్తున్నారు. అయితే మీరందరి ఓట్లు ఎవరికి పడనున్నాయి అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. సంస్థలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల మాన్‌పవర్ స్థితిగతులపై రూపొందించిన నివేదిక ప్రకారం, 31, మార్చి,2025తో పోలిస్తే 31, డిసెంబర్ 2025 నాటికి మొత్తం మాన్‌పవర్‌లో స్వల్పంగా తగ్గిందని చెప్పవచ్చు.



మంచిర్యాల జిల్లా పరంగా వివరాలను పరిశీలిస్తే.. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి, కేతనపల్లి, చెన్నూర్, మున్సిపాలిటీలలో అలాగే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నికలు జరగబోతున్నాయి. ముఖ్యంగా కొత్తగా ఏర్పాటు అయిన మంచిర్యాల మున్సిపాలిటీ లో కూడా సింగరేణి కార్మికులకు ఓట్లు కిలోకం కాలున్నాయి. అతిపెద్ద ఏరియా శ్రీరాంపూర్ ఏ మున్సిపల్ కార్పొరేషన్ లోనే ఉంది. దాంతో ఈ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ఎన్నికల్లో సింగరేణి కార్మికుల ఓటు అత్యంత కీలకంగా మారింది. మొత్తం 60 డివిజన్లు ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ లో 1 లక్ష 81 వేల 778 ఓట్లు ఉండగా, అందులో సింగరేణి కార్మికులు మరియు వారి కుటుంబాలకు సంబంధించిన ఓట్లు సుమారు 30 వేల వరకు ఉన్నట్లు అంచనా వేయబడుతోంది. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో వేలాది మంది కార్మికులు నివసిస్తూ మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అనేక వార్డుల్లో, డివిజన్ల లో సింగరేణి కార్మికులే ఓటర్లుగా అధిక సంఖ్యలో ఉండటంతో, మున్సిపల్ ఎన్నికల ఫలితాలను నిర్ణయించే స్థాయిలో వారి ఓటు ప్రభావం చూపనుంది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రచారంలో సింగరేణి కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. వేతనాలు, ఉద్యోగ భద్రత, కార్మిక సంక్షేమం, నివాస సదుపాయాలు వంటి అంశాలపై హామీలు ఇస్తూ కార్మికుల మద్దతు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి.



# మున్సిపల్ ఎన్నికలపై రెవెన్యూ మరియు పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు.

**మావల ఫిబ్రవరి 04 (ప్రజ్యాజ్యోతి ) :** ఆదిలాబాద్ జిల్లా లో జరుగుతున్నటువంటి మునిసిపల్ సాధారణ ఎలకషన్స్ లో భాగంగా ప్రత్యేకమైన నిఘా విభాగన్ని ఏర్పాటు చేసి జిల్లాలోకి ప్రవేశస్తున్నటువంటి ప్రతి ఒక్క వాహనాన్ని వదలకుండా ఎలక్షన్ కమిషన్ ఇచ్చినా ఉత్తర్వుల మేరకు అటు పోలీస్ రెవిన్యూ శాఖ సిబ్బంది కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది, ఈ మున్సిపల్ ఎలక్షన్స్ అటు అధికారులకు ఇటు రాజకీయ నాయకులకు ఒక పెద్ద సవాలుగా మారిందని, ఇరవై నాలుగు గంటల పాటు అధికారులు వాహనల తనిఖీల పై ఎలక్షన్స్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి అన్ని రకాల వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నట్లు రెవిన్యూ డిప్యూటీ తహసీల్దార్ బాబూసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం విస్తృత ప్రచారం



**నిర్మల్, ఫిబ్రవరి 04, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ 15 వ వార్డు అభ్యర్థి అంబాజీ రాతోడ్ గెలుపే లక్ష్యంగా నిర్మల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీహరి రావ్ ప్రచార సరళిని, ఓటర్ల స్పందన, తీరుతేన్నులను అడిగి తెలుసుకున్నారు. .ప్రజా సహకారంతో, ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి అంబాజీ ని కుచాడి శ్రీహరి రావ్ అభినందించారు.ప్రతి ఓటరును కలిసి ఓటును అభ్యర్థించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ మాజీ ఛైర్మెన్ ఎర్రవోతు రాజేందర్,పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ నాయకులు కొట్టె శేఖర్, బురాజ్, పుదరి శివ, ఆకుల హరీష్ తదితరులు ఉన్నారు.

# బాసర పోలీసు అధికారులను సన్మానించిన విడిసి

**బాసర్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ హెచ్ ఓ సీఐ కిరణ్, ఎస్సై నవనీత్ రెడ్డి పోలీసు అధికారులను స్థానిక గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు నూకం లింగారావు,సభ్యులు కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూకం లింగారావు మాట్లాడుతూ బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఇటీవల జరిగిన వసంత పంచమి ఉత్సవాలు విజయవంతం కావడం అదేవిధంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసు అధికారులు దగ్గర ఉండి ఏర్పాట్లు చేయడంతో వారిని సన్మానించినట్లు ఆయన తెలిపారు.

# ఊపందుకున్న బల్దియా పోరు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి):** బల్దియా పోరు రసవత్తరంగా జరుగుతోంది. నేతలు పోటా పోటీగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. టికెట్లు లభించని నేత లు రెబల్స్ గా రంగంలోకి దిగి పార్టీలకు చుక్కలు చూపిస్తు న్నారు. ఈసారి బల్దియాలో స్వతంత్ర అభ్యర్థులు కూడా పె ద్ద ఎత్తున రంగంలోకి దిగారు. ఎన్నిక తేదీ దగ్గర పడుతున్న కొద్దీ అభ్యర్థుల్లో టెన్షన్ మొద లైంది. గడపగడపకు,ఇంటింటి కి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నా రు. ఈ సారి అన్ని పార్టీలు కూ డా మహిళలకు అధిక ప్రాధా న్యతను ఇవ్వడంతో పెద్ద ఎ త్తున మహిళ లు కూడా రంగం లోకి దిగి తమ సత్తాచాటేందు కు పోటీ పడుతున్నారు. స్వ తంత్ర అభ్యర్థులు, పార్టీల రెబ ల్స్ అభ్యర్థులు తమ తమ స త్తా చాటు కునేందుకు పెద్ద ఎ త్తున ప్రచారాన్ని నిర్వహిస్తు న్నారు. టికెట్లు ఇవ్వని పార్టీ లకు తగిన బుద్ధి చెబుతామం టూ సవాల్ విసిరి గెలిచి చూ పిస్తామని ప్రతిన బూని ప్రచా రాన్ని తమదైన రీతి లో నిర్వ హిస్తున్నారు. ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలో ఒక్క సారిగా ప్ర చారం ఊపందుకుంది. ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలో 10 మున్సిపాలిటీలకు ఒక కార్పొరే షన్ కు ఈ ఎన్నికలు జరుగు తున్నాయి. మొదట పోటా పో టీగా తమ నామినేషన్లు దాఖ లు చేసిన నేతలు ఆ తర్వాత మెల్లిమెల్లిగా టికెట్లు దక్కక పో వడంతో పోటీ నుంచి అనేక మంది తప్పుకున్నారు. ఎన్నిక ల్లో పోటీ చేయడం ఖర్చుతో కూడుకున్నదని భావించి కొంద రు, పార్టీ పెద్దల బుజ్జగింపు లో తో మరికొందరు, అనేక మంది పోటీలో నుంచి తప్పుకున్నా రు. అయినప్పటికీ కొందరు మొండిగా రెబల్స్ గా ఎదురో డ్డుతున్నా రు. అదిలాబాద్ బల్దియాలో దాదాపు 49 వార్డు ల స్థానాలకు గాను 314 మం ది అభ్యర్థులు రంగంలో ఉన్నా రు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు 49 వార్డులకు గాను49 మంది చొప్పున అభ్యర్థులను రంగంలోకి దింపగా ఇతర పా ర్టీలకు చెందిన 65 మంది అ భ్యర్థులు కూడా రంగంలో ఉ న్నారు. ఇదిలా ఉండగా అది లాబాద్ బల్దియాలో స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద ఎత్తున రంగంలో ఉన్నారు. దాదాపు 93 మంది స్వతంత్ర అభ్యర్థు లు 49 స్థానాల్లో పోటీ పడుతు న్నారు. ఇదిలా ఉండగా నిర్మల్ జిల్లాలో ఉన్న మూడు మున్సి పాలిటీలలో కూడా పోటా పో టీగా అభ్యర్థులు రంగంలోకి ది గారు. నిర్మల్ మున్సిపాలిటీకి నిర్మల్ లో 42 వార్డుల స్థానాల కు గాను బిఆర్ఎస్ పార్టీ 36 స్థానాల్లో, బిజెపి 42, కాంగ్రెస్ పార్టీ 42 మంది చొప్పున అభ్య ర్థులను రంగంలోకి దింపగా, ఇతరులు 35 మంది, స్వతంత్ర అభ్యర్థులు 27 మంది అభ్య ర్థులు పోటీపడుతున్నారు. ఇ దే జిల్లాలో బైంసా మున్సిపాలి టీలో మొత్తం 26 వార్డు స్థానా లకు గాను కాంగ్రెస్ పార్టీ 24, బి ఆర్ఎస్15 స్థానాల్లో పోటీలో ఉండగా, బిజెపి అభ్యర్థులు కే వలం 12 స్థానాల్లో మాత్రమే పోటీ పడుతున్నారు.బైంసాలో బిజెపి కేవలం 12 స్థానాల్లో పో టీ పడడం పలువురిని ఆశ్చర్య పరుస్తోంది. ఇక్కడ సిట్టింగ్ ఎ మ్మెల్యే కూడా ఉన్నారు. అయి తే ఈ బల్దియాని కూడా ఈ సా రి కైవసం చేసుకుంటామని ఆ పార్టీ నేతలు గంట పతంగా చె బుతున్నప్పటికీ అభ్యర్థులను తక్కువ స్థానాల్లో రంగంలోకి దింపడం పట్ల పలు అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇక్కడ స్వతంత్ర అ భ్యర్థులు దాదాపు 46 మంది రంగంలో ఉన్నారు. ఇతరులు 18 మంది ఉన్నారు. అయితే బిజెపి స్వతంత్ర అభ్యర్థుల పై నమ్మకం పెట్టుకొని తక్కువ మంది పార్టీ అభ్యర్థులను రం గంలోకి దింపినట్లు తెలుస్తోం ది. ఈ బల్దియాను కైవసం చే సుకోవడానికి బిజెపి ఆచితూ చి అడుగు వేస్తున్నట్లు తెలు స్తోంది. ఇక ఇదే జిల్లాలో మరో మునిసిపాలిటీ అయిన ఖానా పూర్ ఇది కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ, అతి చిన్న ము న్సిపాలిటీ అని కూడా చెప్పవ చ్చు. ఇక్కడ కేవలం 12 వార్డు లు మాత్రమే ఉన్నాయి. ఈ 12 వార్డులలో కూడా అభ్యర్థు లు పోటాపోటీగా ఉన్నారు. ప్ర ధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ ఎస్, బిజెపి పార్టీలు 12 మంది చొప్పున తమ అభ్యర్థులను బ రిలోకి దింపగా ఇతరులు 14 మంది, స్వతంత్రులు 16 మం ది అభ్యర్థులు రంగంలో ఉన్నా రు.



మొత్తం ఈ ఖానాపూర్ మున్సిపాలిటీలో 56 మంది పోటీ పడుతున్నారు. ఇదిలా ఉండగా గిరిజన ప్రాంతమైన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బల్దియాలలో కూడా తమదైన రీతిలో అభ్యర్థులు పోటీపడు తున్నారు. ఈ జిల్లాలో రెండు మున్సిపాలిటీలు మాత్రమే ఉ న్నాయి. ఒకటి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కాగా మరొకటి సిర్పూర్ కాగజ్ నగర్ మున్సి పాలిటీ ఉంది. ఇతరులు 15 మంది, స్వతంత్రులు 22 మం ది మొత్తం 94 మంది అభ్యర్థు లు ఆసిఫాబాద్ బల్దియా లో పోటీ పడుతున్నారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 29 మంది, బిఆర్ ఎస్ పార్టీనుంచి 30, బిజెపి నుంచి 30 మంది వార్డు స్థానా లలో పోటీ పడుతుండగా ఇత రులు 18 స్వతంత్రులు 23 మంది అభ్యర్థులు బరిలో నిలి చారు. ఇక మంచిర్యాల జిల్లా లో ఐదు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ స్థానాలు ఉండగా నాలుగు మున్సిపాలిటీలకు ఒ క కార్పొరేషన్ కు ఎన్నికలు జ రుగుతున్నాయి. అయితే ఈ జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపా లిటీలో మొత్తం 34 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 34 మంది అభ్యర్థులు, బిఆర్ఎస్ పార్టీ నుంచి 34 మంది అభ్య ర్థులు, బిజెపి నుంచి 20 స్థానా ల్లో పోటీ పడుతున్నారు. ఇత రులు 18 మంది, స్వతంత్రులు 66 మంది ఈ మున్సిపాలిటీ లో బరిలో ఉన్నారు. ఇదిలా ఉండగా ఇదే జిల్లాలో క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 22 మంది, బిఆర్ ఎస్ పార్టీ నుంచి 22 మంది, బి జెపి పార్టీ నుంచి 15 మంది పో టీపడుతున్నారు. అయితే ఇ క్కడ ఇతరులు 19 మంది అ భ్యర్థులు రంగంలో ఉండగా స్వతంత్రులు 35మంది పోటీ పడుతున్నారు. ఇదే జిల్లాలో చెన్నూర్ మున్సిపాలి టీలలో మొత్తం 18 వార్డులకు గాను 18 కాంగ్రెస్, 18 బి ఆర్ ఎస్, 18 బిజెపి స్థానాలలో పో టీ చేస్తుండగా ఇతరులు 15 స్థా నాల్లో, స్వతంత్రులు 38 మంది పోటీ పడుతున్నారు. ఇదిలా ఉండగా ఇదే జిల్లాలో లక్షెట్టిపే ట మున్సిపాలిటీలలో ఉన్న మొత్తం 15 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 15 మం ది, బిఆర్ఎస్ పార్టీ నుంచి 14 మంది, బిజెపి నుంచి 14 మం ది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండగా ఇతరులు ఆరుగురు, స్వతంత్రులు 11 మంది ఎన్ని కల బరిలో నిలిచారు.

**మంచిర్యాల కార్పొరేషన్ పై ప్రత్యేక ఫోకస్**

ఇక పార్టీలన్నీ మంచిర్యాల కార్పొరేషన్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టాయి. మంచిర్యాల మేయ ర్ స్థానం ను ఈసారి తప్పకుం డా కైవసం చేసుకోవాలని ప్ర ధాన పార్టీలు పోటీ పడుతు న్నాయి. ఈ కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్ లు ఉ న్నాయి. ఈ 60 డివిజన్ లో కూడా 240 మంది కా ర్పొరేట ర్ల కోసం పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 59 వార్డు లకు, బిఆర్ఎస్ పార్టీ నుండి 58 వార్డులకు, బిజెపి నుంచి 58 వార్డులకు అభ్యర్థులు రం గంలో ఉండగా ఇతరులు 46 మంది, స్వతంత్రులు 19 మం ది ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ కార్పొరేషన్ పై ప్రధాన పా ర్టీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ము ఖ్యం గా బిజెపి ఈ కార్పొరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తె లుస్తోంది. దీనిని ఈ సారి కైవ సం చేసుకోవాలనే పట్టుదలతో ముందుకు కదులుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతూ ర్పు లో బిజెపి అంతగా పట్టు లేకపోయినప్పటికీ ఈ మున్సి పల్ కార్పొరేషన్ తో ఈ జిల్లా లో పట్టు సాధించాలని ఆ పార్టీ పట్టుదలతో ఉంది



## కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించిన - ఆడే గజేందర్

**నేరడిగొండ ఫిబ్రవరి 05 ( ప్రజాజ్యోతి):** నేడు నేరడిగొండ మండలంలోని లింగట్ల గ్రామంలో స్థానిక సర్పంచ్ మల్లేష్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ టోర్నమెంట్ ను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. లింగట్ల గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఆడే గజేందర్ మాట్లాడుతూ,లింగట్ల గ్రామం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా ఆదివాసి బిడ్డ మల్లేష్ పటేల్ ని గెలిపించింది. లింగట్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా ఎవరికి భయపడే అవసరం లేదు.ఏ సమస్య ఉన్న 24 గంటలు మీకోసం నేను ఉన్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లేష్ పటేల్,రోల్ మమడ సర్పంచ్ తొడసం శంకర్,యాపాల్ గూడ సర్పంచ్ మండాడి క్రిష్ణ,దర్బ తండా సర్పంచ్ ఆడే సీతారాం,నక్కల్వాడ సర్పంచ్ నవీన్ కుమార్,మర్లపల్లీ ఉప సర్పంచ్ రమేష్,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్,మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అబ్రార్,సాబ్లే కైలాష్,ఆత్మ డైరెక్టర్ అందు సింగ్,ఆత్మ డైరెక్టర్ పులి సురేష్,ఇందల్ సింగ్,సుధాకర్,యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, యండి సద్దాం,సీనియర్ నాయకులు బొజ్జ సాయన్న,మహమ్మద్,సన్నీ రెడ్డి, ,బుక రాములు,రమేష్,జాదవ్ వసంత్ రావు,సోలంకి మహిపాల్,ఈశ్వర్,గ్రామ పటేల్,నాయక్, కరోబారి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఆధునిక పంటల సాగుకు రైతులను అధికారులు ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 5 , ( ప్రజాజ్యోతి ):** ఆధునిక పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేలా అధికారులు చేయూతను ఇవ్వాలని అన్నారు. పంట మార్పిడి విధానం రైతులకు అలవాటు చేయాలని తెలిపారు. సహజ ఎరువుల వాడకం పెంచేలా కృషి చేయాలని చెప్పారు. అవసరాన్ని బట్టి భూసార పరీక్షలు నిర్వహిస్తూ, మోతాదుకు మించిన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని వివరించారు. ప్రస్తుత కాలంలో సేంద్రీయ పంట ఉత్పత్తుల డిమాండ్, ప్రాముఖ్యత, లాభాలు, సాగు మెలుకువలు, అధికారులు రైతులకు వివరించి, ప్రోత్సహించాలని సూచించారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కింద నిర్దేశించిన అన్ని లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. రైతులందరికీ ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలు తప్పనిసరిగా అందించాలని వివరించారు. క్షేత్ర స్థాయిలో మండల వ్యవసాయ అధికారులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం మరింత పెంచాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంటల సాగుతో రైతులు తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చునని, అలాగే ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాల విషయాలు రైతులకు తెలియజెప్పి, ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచాలని అన్నారు.

# మహిళల రక్షణకు జిల్లా పోలీ స్ శాఖ మొదటి ప్రాధాన్యత



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి):** జిల్లాలో మహిళల భద్రత, రక్ష ణ చర్యలు పటిష్టంగా నిర్వహి స్తున్నామని, జిల్లా పోలీసు యంత్రాంగం మహిళల రక్షణ కు మొదటి ప్రాధాన్యతను కే టాయిస్తుందని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలి పారు. ఈరోజు జైనథ్ పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీసు సి బ్బంది నిత్యవసర పనుల ని మిత్తం ప్రత్యేకంగా నూతన గది ని జిల్లా ఎస్పీ శాస్త్రోక్తంగా, వే ద మంత్రోచరణల నడుమ ప్ర త్యేకంగా మహిళా కానిస్టేబుల్ చే రూప కార్యక్రమాలు నిర్వ హించి నూతన గదిని ప్రారం భించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిశీలించి పరిశు భ్రతపై సూచనలు చేశారు, రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జర గాలని సూచనలు ఇచ్చారు. మహిళల రక్షణకై షీ టీం 24 గంటలు అందుబాటులో ఉం టూ రక్షణ చర్యలను చేపడు తున్నట్టు తెలిపారు. విపిఓ వి ధానా మన్ని అమలు చేస్తూ గ్రా మస్థాయిలో జరిగే ప్రతియొక్క అసాంఘిక కార్యకలా పాలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయా లని తెలిపారు. మహిళలు, చి న్నారుల భద్రతకై షీ టీం ఆధ్వ ర్యంలో పోలీసు అక్క ప్రారం భించి చిన్నారులకు మరింత దగ్గర అయిందని, మహిళల పట్ల జరుగు నేరాలపై పాఠ శా శాలలు, కళాశాలలు, గ్రామ గ్రామాల మహిళలకు అవగా హన సదస్సులు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జైనథ్ పోలీస్ స్టేషన్ ను పరిశీలించి రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు చేయాలని, ఎలాంటి పెండెన్సీ లేకుండా బాధితుల సమస్యల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ సిబ్బందిని కేటాయించి సమస్యల పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యంగా మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గంజాయి గుడుంబా లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. సిబ్బంది విధులలో క్రమశిక్షణ, నిజాయితీ, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత మనందరి బాధ్యతగా భావిస్తూ ప్రమాదాల నివారణకు సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్, రోడ్డుపై తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. పెండింగ్లో ఉన్న కేసులు దర్యాప్తును పూర్తి చేసి కోర్టులలో చార్జిషీట్ దాఖలు చేయాలని తెలిపారు. వీపీఓలు గ్రామ గ్రామాల సందర్శిస్తూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. నేరాలు ఆర్థిక నేరాలు జరిగిన సందర్భంలో సీసీటీవీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించాలన్నారు. మండల పరిధిలో ఉన్న రౌడీలను సస్పెక్టులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని ఎలాంటి శాంతి భద్రత సమస్యల తలెత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐ జి శ్రావణ్, ఎస్ఐ గౌతమ్ పవర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్యాల్ తండా లో గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం

**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి):** లక్ష్మణ చాంద మండలంలోని వడ్యాల్ తాండ గ్రామ పంచాయతీని గురువారం రోజున ఎంపీడీవో రాధా రాథోడ్ పర్యవేక్షించారు. మొదటగా తడి చెత్త, పొడి చెత్తను పరిశీలించారు. నిర్వాహకులు నాణ్యమైన ఎరువులు తయారు చేసినందుకు అదేవిధంగా పాఠశాల ఆవరణలో సేంద్రియ కిచెన్ గార్డెన్ అద్భుతంగా ఏర్పాటు చేసి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పోషకాలతో కూడిన కూరగాయలు పండించి పెడుతున్నందుకు, వారిని అభినందించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రాజేష్, ఉప సర్పంచ్ చంద్రశేఖర్,పంచాయతీ కార్యదర్శి, దివ్య, పాఠశాల ఉపాధ్యాయుడు, పారిశుద్ధ కార్మికులను అభినందించి వారిని శాలువా తో సన్మానించారు.



# ముస్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే బిజెపి ని గెలిపిం చాలి

### ఆసిఫాబాద్ జిల్లాలో ఎంపీ గోడం నగేష్ విస్తృత ప్రచారం

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే బిజెపి కౌన్సిలర్ల ను గెలిపించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు. గురువారం ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో ని 20 వార్డుల్లో పార్టీ అభ్యర్థు లను గెలిపించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణా ల అభివృద్ధికి, గ్రామాల అభి వృద్ధికి ప్రధానమంత్రి మోడీ ఆ ధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నా యని అందుకు కౌన్సిలర్లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ర్యాలీలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం ధోనీ, సీని యర్ నాయకులు అరిగేల నా గేశ్వర్ రావు, విజయ్, మాజీ ఎంపీపీ మల్లికార్జున్ రావు, రా ష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు, అరుణ్, చంద్ర కాంత్, సదానందం, నారాయ ణ, డా వెంకట్ రెడ్డి, షోలు ల క్ష్మీ తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న - సర్పంచ్ వినేష్

### రూ.10 లక్షల వ్యయంతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం

**నేరడిగొండ ఫిబ్రవరి 05 ,(ప్రజాజ్యోతి):** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా నేరడిగొండ మండలంలోని బొరిగాం గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు రూ.10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న మండల ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు గురువారం రాథోడ్ వినేష్ భూమిపూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పనుల వల్ల విద్యార్థులకు భద్రతతో పాటు పాఠశాల వాతావరణం మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని మిగిలిన మౌలిక సమస్యలను కూడా గుర్తించామని, వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో జాతీయ రహదారులకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 5 , ( ప్రజాజ్యోతి ):** జిల్లా పరిధిలో జాతీయ రహదారులకు అవసరమైన మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం, కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జాతీయ రహదారి సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చివేయాలని అన్నారు. రహదారుల వెంబడి పటిష్టమైన లైటింగ్ ఉండాలని అన్నారు. అవసరమైన ప్రదేశాల్లో వివిధ రకాల సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జీబ్రా క్రాసింగ్ లు, ఇతర క్రాసింగ్ మార్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించడం అధికారుల బాధ్యత అని తెలిపారు. జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల పైన జరుగుతున్న మరమ్మత్తుల పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చేపట్టే భద్రత చర్యల వల్ల రహదారుల వెంట ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జాతీయ రహదారి సంస్థ ఇంజనీరింగ్ అధికారి సుభాష్ బాబు, ఆర్ అండ్ బి డిఈఈ భీమ్ సింగ్, మున్సిపల్, ఇంజనీరింగ్, రవాణా శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఖానాపూర్ లో హోరెత్తిన మున్సిపల్ ప్రచారం

**కార్నర్ సమావేశాలతో త్రిముఖ వ్యూహం**

**పాల్గొన్న కాంగ్రెస్,బిజెపి బి ఆర్ఎస్, అధిష్టానం**

**గెలుపు తమదంటే తమదేనంటూ విశ్వాసం**







**ఖానాపూర్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ పోరు లోద నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో ఒకే ఒక్క మున్సిపాలిటీ ఖానాపూర్ పట్టణం కాగా ఎలాగైనా బాగా వేయాలంటూ హోరెత్తిన ప్రచారాలతో త్రిముఖ వ్యూహాలతో 3 ప్రధాన పార్టీలైన అధికార కాంగ్రెస్ పార్టీ తరపున స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, బిజెపి తరపున జిల్లా పార్టీ అధ్యక్షులు రాథోడ్ రితీష్ బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయకులు తమదైన శైలిలో 12 వార్డుల్లో రెండు మూడు వార్డులు కలిపి కార్నర్ సమావేశాలు ఏర్పాటు చేయడంతో ప్రచారాలు పతాక స్థాయికి చేరాయి పదేళ్లుగా ప్రజా సమస్యలు పట్టించుకోకుండా హామీలు నిలుపుకోక ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వకుండా 200 రూపాయల పెన్షన్ 2000 తప్ప వాళ్ళు చేసేదేమీ లేదని అధికార పార్టీ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జుపటేల్ ఆరోపించారు రెండు సంవత్సరాల్లోనే కొత్త రేషన్ కార్డులు సన్నబియ్యం ఉచిత బస్సు గ్యాస్ సబ్సిడీ తోపాటు పట్టణాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయడమే కాకుండా రోడ్డు వైడనింగుకు కోర్టు కేసు లేసి పని కాకుండా చూసిన స్థానికులతో మాట్లాడి వారిని భుజగించి ప్రాధేయపడి పనులు ప్రారంభించామని అన్నారు ఇంకా మూడు సంవత్సరాల అధికారం ఉందని అన్ని చేసి తీరుతామని రానున్న రోజుల్లో సైతం మరో ఐదేళ్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వమే ఉంటుందని ప్రజలంతా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు ఇచ్చి గెలిపించాలని ప్రచారానికి వస్తే బిజెపి టీఆర్ఎస్ పార్టీలను నిలదీయాలని కోరారు ప్రభుత్వం గద్దనెక్కి రెండు సంవత్సరాలైనా ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో దిక్కరించి టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి హామీలు నెరవేర్చి ప్రజలకు మేలు కలిగేలా చేసేందుకు తమ ముందుండి పోరాడుతామని ఇటు టిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ అంటుండగా అటు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రితిష్ కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని నెరవేర్చని కాంగ్రెస్ హామీల కోసం పోరాడి సాధిస్తామని అధికార ప్రభుత్వాన్ని విమర్శిస్తూ తమ పార్టీలకు ఓటేసి తమ అభ్యర్థులే గెలిపించాలని కోరుతున్నారు ఇలా త్రిముఖ వ్యూహంతో ముగ్గురు పట్టణంలో ఇంటింటా ప్రచారాలతో పాటు వార్డుల వారిగా సమావేశాలు సభలు నిర్వహించి పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు

**గెలుపు తమదంటే తమదేనంటూ ఎవరి ధీమాల్లో వాళ్లు**

పట్టణంలో గల 12 వార్డుల్లో ఒకటికి మూడు వంతుల ఎనిమిది కౌన్సిలర్ సీట్లు తాము గెలుస్తామంటే తామే గెలుస్తామని మున్సిపల్ చైర్మన్ తమ పార్టీ వ్యక్తులే అవుతారని ఎవరిదిమాలో వాళ్లు ఉంటూ ప్రచారం సాగిస్తుండడం ఇందులో కుల సంఘాలు మతాలు సభ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను గెలిపించుకోవడం కోసం వ్యూహాలు పన్నుతున్న నేపథ్యంలో ఖానాపూర్ మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ జెండా నా,బిజెపి కాషాయ జండాన, బి ఆర్ఎస్ గులాబీ జెండానా అనేది త్వరలో తేలనుంది.

# మున్సిపల్ ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దు

**పారదర్శకంగా, నిష్పక్షపాతం గా ఎన్నికల నిర్వహణకు కట్టు బడి ఉండాలి**

**జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాజార్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి):** ఎన్నికల విధుల్లో అధికారులు అత్యంత అప్ర మ త్తంగా ఉండాలని, ఏమాత్రం అలసత్వం వహించినా సహిం చబోమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజార్షి షా హెచ్చరించారు. తెలంగాణ రా ష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆదిలాబాద్ మున్సిపా లిటీకి జరగనున్న రెండవ సా ధారణ ఎన్నికల నిర్వహణ నే పథ్యంలో గురువారం జడ్పీ కా న్ఫరెన్స్ హాల్‌లో మైక్రో అబ్జర్వ ర్లు, జోనల్ అధికారులకు ప్ర త్యేక శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్లు, జో నల్ అధికారుల పాత్ర కీలకమ ని పేర్కొన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నియమావళిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో తలెత్తే సమ స్యలను తక్షణమే పరిష్కరిం చేలా సిద్ధంగా ఉండాలని సూ చించారు. ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. ఎన్నికలు పారదర్శ కంగా, నిష్పక్షపాతంగా నిర్వ హించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల పరి శీలకులు హనుమంతు నాయ క్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే అధికారు లు ఎప్పటికప్పుడు ఉన్నతాధి కారులతో సమన్వయం చేసు కుంటూ నివేదికలు అందజే యాలని సూచించారు. అనం తరం మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్ ఎన్నికల నియమావళి, ఈ వీ ఎం ల నిర్వహణ, పోలింగ్ రో జున తీసుకోవాల్సిన జాగ్రత్త లపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, మున్సిపల్ కమిషనర్ జి. రాజు, వివిధ శాఖల ఉన్నతాధి కారులు, ఎన్నికల సిబ్బంది పా ల్గొన్నారు.






# మున్సిపాలిటీ ప్రచారంలో నేరడిగొండ బి ఆర్ ఎస్ నాయకులు

**నేరడిగొండ ఫిబ్రవరి 05 ( ప్రజాజ్యోతి):** బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు నిర్మల్ మున్సిపాలిటీ 40వ వార్డు చింతకుంట వాడ భారాస అభ్యర్థి. ఆయన్న మాధవి రాజేందర్ ఇంటింటి. ప్రచారంలో భాగంగా 40వ వార్డు ఇంచార్జీ, నేరడిగొండ మండల భారాస నాయకులు సాబ్లే సంతోష్ సింగ్, రాథోడ్ వంశీ, బాక్రే లక్ష్మణ్, రాజేందర్, దావుల దినేష్, దేవిదాస్, భీంరావ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ భావాన్ని పెంపొం దిస్తాయి

**ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్**



**ఇచ్చోడ, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి):** క్రీడలు స్నేహ భావాన్ని మరింత పెంపొందింపజేస్తాయని ఇచ్చో డ మార్కెట్ కమిటీ చైర్మన్ స త్యవతి కోటేశ్వర్ అన్నారు.గు రువారం ఇచ్చోడ మండలం స ల్యాద గ్రామంలో జరుగుతున్న వాలీబాల్ టోర్న మెంట్ ను ఆ యన పాల్గొని ప్రారంభిం చా రు. ఇచ్చోడ మండలం సల్యా ద గ్రామంలో వాలీ బాల్ టోర్న మెంట్ ఫైనల్ పరిచయ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్ని టాస్ వేసి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఇ చ్చోడ మార్కెట్ కమిటీ చేర్మెన్ ఆదివాసీ ముద్దుబిడ్డ కుంరం సత్యవతి కోటేష్, తో పాటు స ల్యాద సర్పంచ్ తొడషం జంగు బాయి, ఆర్.లక్ష్మిన్, మల్యాల్ సర్పంచ్ మెస్రం దేవురావ్, ధ రం పురి సర్పంచ్ సోయంవిశ్వ నాథ్, మాజీ సర్పంచ్ చిక్రంనా గోరావ్, మాజీ సర్పంచ్ రాజు, మాజీ సర్పంచ్ పెందూర్ రమే ష్, ఉప సర్పంచ్ దుర్వలవకు ష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుకర్, గ్రామ పటేల్ కాడ్లేల క్ష్మన్, దేవరి చిక్రం లింగు (టీచ ర్), మహాజన్ తొడసం జ్యోతి రాం, గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవాలు

**నిర్మల్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ అర్బన్ లో జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవాలు కస్తూర్బా గాంధీ విద్యాలయశీ నందు జరిగినవి. దీనిలో భాగంగా వికసిత్ భారత్ -2047 అంశంపై ఉపన్యాసం, వ్యాసరచన, చిత్రలేఖనం అంశాలపై పోటీలు నిర్వహించడం జరిగినది. దీనిలో మొదటి విజేతగా శ్రీనిధి(టీ జీఆర్ఈఐ ఎస్ -సోఫినగర్), రెండవ విజేతగా నందిని (కే జీ బీ వి - కుబీర్ ), మూడవ విజేతగా జ్యోతి (కే జీ బీ వి - మస్పాపూర్) శివ కార్తీక్ (జడ్ పీ ఎచ్ ఎస్ మంజులాపూర్ ) నిలిచారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు వి.నర్సయ్య, రమాదేవి,జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి. విజయ్ కుమార్, రూమ్ టు రీడ్ ఇంచార్జ్ విజయ్, స్పెషల్ ఆఫీసర్ సుజాత వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో వంద శాతం ఓటింగే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ రాజార్షి షా**

**ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలి సి ఓటరు అవగాహన ర్యాలీ**

**పారదర్శకంగా, నిర్భయంగా ఓ టు హక్కు వినియోగించుకోవా లని పిలుపు**



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒ క్కరూ బాధ్యతగా ఓటుహక్కు ను వినియోగించుకోవాలని, ప ట్టణంలో వంద శాతం ఓటింగ్ నమోదే లక్ష్యంగా పని చేయా లని జిల్లా కలెక్టర్ రాజార్షి షా పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల అ వగాహన ర్యాలీని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభిం చారు. కలెక్టరేట్ నుంచి ప్రారం భమైన ఈ ర్యాలీ కలెక్టర్ చౌక్, ఎన్టీఆర్ చౌక్, ఓల్డ్ హౌసింగ్ బోర్డు మీదుగా ఎస్టీయు భవన్ వరకు సాగింది. ఈ సందర్భం గా సాంస్కృతిక కళాజాత బృం దాలు ఆలపించిన చైతన్య గీ తాలు, ఓటు ప్రాముఖ్యతను తెలిపే నినాదాలతో పట్టణ వీ ధులు మారుమోగాయి. కలెక్టర్ స్వయంగా ర్యాలీలో పాల్గొని ప్రజలను ఉత్సాహపరిచారు. అనంతరం స్వీప్ కార్యక్రమం లో భాగంగా ఎస్టీయు భవన్‌లో ఏర్పాటు చేసిన ఓటరు అవ గాహనా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం లో ఓటు అత్యంత శక్తివంతమై న ఆయుధమని, పట్టణ అభి వృద్ధిలో భాగస్వాములు కావా లంటే ప్రతి ఒక్కరు తప్పని సరి గా ఓటు వేయాలన్నారు. ఓట ర్లు ఎలాంటి ఆశలు, ప్రలోభాల కు లోనుకాకుండా, పారదర్శ కంగా, నిర్భయంగా తమ ప్రతి నిధులను ఎన్నుకోవాలని సూ చించారు. పట్టణ ప్రాంతాల్లో ఓ టింగ్ శాతం పెంచేందుకు అధి కారులు, స్వచ్ఛంద సంస్థలు స మన్వయంతో కృషి చేయాల న్నారు. అనంతరం స్వీప్ కార్య క్రమానికి సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించి, ఓటు హక్కు వినియోగంపై అందరి తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కా ర్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమీషనర్ రాజు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణు వర్ధ న్, మైనారిటీ సంక్షేమ అధికారి కలీమ్, మెప్మా పిడి సివిఎన్ రాజు, ఏవో వర్ణ, తహసీల్దార్లు శ్రీనివాస్, వేణుగోపాల్, గోవిం ద్, బూత్ స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఉద్యోగు లు, సాంస్కృతిక సారథి కళా కారులు, విద్యార్థులు, యువ త, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును తప్పక విని యోగించుకోవాలి

**పట్టణంలో వంద శాతం పో లింగ్ లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ రాజార్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల సందర్భం గా ప్రతి ఓటరు బాధ్యతాయు తంగా తన ఓటు హక్కును వి నియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా పిలుపుని చ్చారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 38వ వార్డు, 170వ పోలింగ్ కేంద్రం పరిధిలోని తన ఓటుకు సంబం ధించిన ఓటర్ స్లిప్పును బి.ఎ ల్. ఓలు కుంటాల భారత, జ యల నుంచి ఆయన స్వయం గా స్వీకరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటు భవిష్యత్ పాలనను నిర్ణ యించేదిగా భావించాలని అ న్నారు. పట్టణ పరిధిలో ఓటిం గ్ శాతం పెంపు కోసం ఎన్నికల సంఘం చేపడుతున్న చర్యల కు ప్రజలు సహకరించాలని కో రారు. ప్రతి ఓటరు పోలింగ్ రో జు తప్పనిసరిగా కేంద్రానికి వెళ్లి ఓటు నమోదు చేయాలని సూ చించారు. పట్టణంలో వంద శా తం పోలింగ్ నమోదయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఓటర్లకు సౌకర్యవంతమైన వా తావరణం కల్పించేందుకు పో లింగ్ కేంద్రాల వద్ద అవసర మైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలి పారు. ఎన్నికల సంఘం సూ చించిన 18 రకాల గుర్తింపు కా ర్డులలో ఏదైనా ఒకటి చూపిం చి ఓటు వేయవచ్చన్నారు. ఓ టర్లు తమ పరిధిలోని బి. ఎల్. ఓలను సంప్రదించి ఓటర్ స్లి ప్పులు తీసుకోవాలని, తమ ఓ టు ఎక్కడ నమోదైందో ముం దుగానే తెలుసుకోవాలని సూ చించారు. పోలింగ్ కేంద్రం, ఓ టు వివరాలపై సందేహాలుంటే వెంటనే అధికారులను సంప్ర దించాలని పేర్కొన్నారు. ప్రజా స్వామ్య పండుగగా ఎన్నికల ను భావించి ప్రతి ఒక్కరూ త మ ఓటు హక్కును వినియో గించుకోవాలని కలెక్టర్ పునరు ద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, డి పి ఆర్ ఓ వి ష్ణువర్ధన్, తహశీల్దార్లు శ్రీనివా స్, వేణుగోపాల్, నాయబ్ త హశీల్దార్ ఇస్తారి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ యజ్వేందర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే ఆదిలాబాద్ అభివృద్ధి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి):** గత కెసిఆర్ హయాంలోని బి ఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే పట్టణాలు అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందాయని మాజీ మం త్రి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్య క్షుడు జోగు రామన్న అన్నారు. బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అభి వృద్ధికి గత పదేండ్ల కాలంలోబి ఆర్ ఎస్ ప్రభుత్వం కోట్లాది రూ పాయల నిధులను వెచ్చిందని, అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒ క్కరు మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థు లను భారి మెజారిటీ తో గెలి పించాలని మాజీమంత్రి జోగు రామన్న పిలుపు నిచ్చారు. గు రువారం బి ఆర్ ఎస్ అభ్యర్థ లు వార్డ్ 14 అత్రం వెంకటేష్, 43 జంగిలి ప్రశాంత్, 49. వె నుగంటి ప్రకాష్.48 గౌతమి, 44 కోరెడ్డి ప్రవీణ్, తరపున ఆ యన ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. అన్ని కుల సంఘాలకు కార్పొరేషన్ భవనాలు నేర్పిస్తామని బూట కపు హామీ ఇచ్చారన్నారు, మహిళలకు అందాల్సిన 2500 పెన్షన్, ప్రభుత్వం ఏర్పడినప్ప టి నుండి ఇప్పటి వరకు బాకీ పడ్డారన్నారు. బిఆర్ ఎస్ పార్టీ హయంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ ఎస్ అభ్యర్థు లను భారి మెజారిటీ తో గెలి పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ముక్కెర ప్ర భాకర్. నొముల సంతోష్. నూ తుల మహేందర్ రెడ్డి, బుట్టి శివ తదితరులు పాల్గున్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు గా 10, 40,41 వ వార్డుల్లో బో రంచు శ్రీకాంత్ రెడ్డి ప్రచారం

**ఆదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం 41 వ వార్డు (సా యినగర్, టీచర్స్ కాలనీ), 40 వ వార్డు (దస్నాపూర్), వార్డు 10 (రామ్ నగర్) వార్డుల్లో కాం గ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు గా గడప గడప కు కాంగ్రెస్ పా ర్టీ ప్రచారం లో పాల్గొని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించా ల్సిందిగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఓట ర్లను అభ్యర్థించారు. ఇంటింటికి తిరుగుతూ వార్డులలో అన్ని మౌలిక సదుపాయాలు కావాల న్నా, పట్టణం అభివృద్ధి చెందా లన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నే గెలిపించాలని ఓటర్లకు ఆ యన విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, 500 లకు గ్యా స్ సిలిండర్ ,రేషన్ కార్డులు, స న్నబియ్యం లాంటివెన్నో అంది స్తుందన్నారు.

# వార్డుల అభివృద్ధికి బీజేపీ క ట్టుబడి ఉంది

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14, (ప్రజా జ్యోతి):** గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎలాంటి అభివృద్ధికి నోచుకోని వార్డుల అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ కర్ అన్నారు. వార్డు నెం.4 బం గారు గూడా ప్రాంత అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ పూర్తి కట్టుబాటు తో పనిచేస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. ఈ సందర్భం గా ఆ యన మాట్లాడుతూ, బీ జేపీ కౌన్సిలర్ అభ్యర్థి లోగిటి శ్రీనివాస్ ని భారీ మెజారిటీతో గెలిపిం చాలని ప్రజలకు పిలు పు నిచ్చారు. గతంలో బిఆర్ ఎస్, కాంగ్రెస్, ప్రభుత్వాలు ఈ ప్రాం తాన్ని నిర్లక్ష్యం చేశాయని, అభి వృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని విమ ర్శించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత బంగారు గూ డా కాల నీ అభివృద్ధికి ఇప్పటి కే సుమా రు రూ.1.40 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. భ విష్యత్తు లో మరిన్ని నిధులు తీసుకువచ్చి మొత్తం రూ.4 కోట్లు వరకు వెచ్చించి రోడ్లు, నాలాలు, మౌ లిక సదుపా యాలు పూర్తిగా అ భివృద్ధి చేస్తామని హామీ ఇ చ్చారు. వేసవి కాలంలో మ హిళలు ఎదుర్కొనే నీటి సమ స్యను పరిష్కరించేందు కు,1.5 లక్షల లీటర్ల సామర్థ్యంతో నీటి ట్యాంకు నిర్మించి మూడు నెల ల్లో పూర్తి చేసి నీటి సరఫరా అందిస్తామని తెలిపారు. అలా గే ఆదిలాబాద్ జిల్లాకు మం జూరైన విమానాశ్రయం (ఎ యి ర్పోర్ట్), త్వరలో ప్రారంభం కా నున్న న్యూ రేణుకా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల ఈ ప్రాంత యువ త కు వందల సంఖ్యలో ఉద్యో గ అవకాశాలు కలుగు తాయ ని చెప్పారు. కొన్ని పార్టీ లు, డబ్బులు పంచి ఓట్లు కొ నాల ని ప్రయత్నిస్తున్నాయని విమ ర్శించిన ఎమ్మెల్యే, ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వే యాలని కోరారు. బంగారు గూ డా ప్రాంతాన్ని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు బీజేపీ ప్రభు త్వం కృషి చేస్తుందని, అందు కు ప్రజల మద్దతు అవసరమ ని ఆయన అన్నారు.



# కమలానికే జై అంటున్న ప్రజలు

**నిర్మల్, ఫిబ్రవరి 05 ( ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నిర్మల్ మున్సిపాలిటీ లోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవార్ పేట్ (36,37,38) వార్డులలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం బుధవార్ పేట్ (05), మంజులాపూర్ (18), మంజులాపూర్ (19), శాస్త్రీనగర్(13), గొల్లపేట్ (10) వార్డ్ లలో పర్యటించారు. బుధవార్ పేట్ 36 అభ్యర్థి మేడిసెమ్మ శ్రీలత ని, 37 వార్డ్ అభ్యర్థి నేరెళ్ల సాయి ని, 38 వ వార్డు అభ్యర్థి పూదరి ఉదయ శ్రీ ని, 5 వ వార్డ్ అభ్యర్థి సుంకరి రాజలక్ష్మి ని, 18 వ వార్డ్ అభ్యర్థి పురస్తు వినయ్ ని, 19 వ వార్డ్ అభ్యర్థి అయిండ్ల విజయ లక్ష్మీ ని, 13 వ వార్డు అభ్యర్థి ధర్మాజీ గారి రమ్య ని, 10 వ వార్డు అభ్యర్థి వినిష లక్ష్మీ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు రాష్ట్ర ప్రజలకు 420 హామీలు ఇచ్చి మార్పు తెస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ పార్టీ, తీరా అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా నమ్మిన ప్రజలను నట్టేట ముంచింది. వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసింది. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, రైతులు, రైతు కూలీలు, మహిళలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, ఆటో డ్రైవర్లు ఇలా అన్ని వర్గాల వారికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దగా చేసింది కాంగ్రెస్ సర్కారు.పంట రుణాల మాఫీ పథకం 65 శాతం మంది రైతులకే అమలైంది.ఇంకా 35 శాతం మంది రైతులకు కాంగ్రెస్ సర్కారు మొండి చెయ్యి ఇచ్చింది. రైతు భరోసా పథకం ఐదు సీజన్లకు ఇవ్వాల్సి ఉండగా కేవలం రెండు సీజన్లకే ఇచ్చింది. రైతు కూలీలకు ఇస్తామన్న ఆత్మీయ భరోసా పథకం అయితే ఇప్పటికి ఊసే లేదు. మహిళలకు నెలకు ఇస్తామన్న రెండున్నర వేలు, నిరుద్యోగులకు ఇస్తామన్నా నెలకు నాలుగు వేల రూపాయల నిరుద్యోగ భృతి వంటి పథకాల జాడే లేదు. ఆడబిడ్డల వివాహాలకు ఇస్తామని తులం బంగారం, కాలేజీలకు వెళ్లే యువతులకు ఇస్తామన్న స్కూటీలు వంటి స్కీములన్నీ అటకెక్కాయి. ఉపాధి అవకాశాలను కల్పించే రాజీవ్ యువ వికాసం, అంబేద్కర్ అభయ హస్తము వంటి పథకాలన్నీ గల్లంతయ్యాయి. ఇలా కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన పలు హామీలన్నీ నీటి మూటలే అయ్యాయి. రెండేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను ఎగవేసి వారికి వేల కోట్ల రూపాయలు బకాయి పడింది కాంగ్రెస్



ప్రభుత్వం. ఈ హామీల ఎగవేతల విషయంలో కాంగ్రెస్ సర్కారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే నడుస్తోంది. గతంలో కేసీఆర్ సర్కార్ కూడా రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదు. దళిత బంధు స్కీమును అమలు చేయకుండా ఎగ్గొట్టింది. దళితులకు మూడెకరాల భూమి హామీని కూడా అమలు చేయకుండా దగా చేసింది కెసిఆర్ సర్కారు. లెక్కకు మిక్కిలి అప్పులు చేసి వేలకోట్ల అవినీతికి పాల్పడి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించింది. బిఆర్ఎస్ హయాంలో అవినీతి, అక్రమాలు, ఏకపక్ష నిర్ణయాలు, ఒంటెద్దు పోకడలు, నియంతృత్వ ధోరణి, ఆశ్రిత పక్షపాతాలతో ... సర్వత్రా భ్రష్టత్వమే. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బిఆర్ఎస్ సర్కారు మాదిరే అప్పులు చేస్తూ అవినీతికి పాల్పడుతోంది. అభివృద్ధి మాత్రం మచ్చుకైనా కానరావడం లేదు. కేసిఆర్ హయాంలో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు బాగుపడితే ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సన్నిహితులు, బందు మిత్రులు, మంత్రులు, పైరవీకారులు బాగుపడుతున్నారు. నిర్మల్ వంటి పట్టణాల అభివృద్ధిని గత బిఆర్ఎస్ సర్కారు మాదిరే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తిగా విస్మరించింది. ఇక మజ్లిస్ పార్టీ అయితే ఏ ఎండకు ఆ గొడుగు పట్టే చందంగా నాడు బిఆర్ఎస్ సర్కారుకు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి వంత పాడుతోంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల అక్రమాలు, అరాచకాలకు అండగా మజ్లిస్ పార్టీ నిలుస్తోంది. అందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ ల పాపాల్లో మజ్లిస్ భాగస్వామి. రాష్ట్రానికి శనిలా దాపురించిన మూడు పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ లను నిర్మల్ పట్టణ వాసులు త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓడించడం ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు ల పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆధ్వర్యంలో భారీ ఫ్లా గ్ మార్చ్ నిర్వహించారు. ప్రజ లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచి స్తూ, ఎలాంటి అత్యవసర స మయంలోనైనా పోలీసు అం దుబాటులో ఉంటూ సమస్యల ను పరిష్కరిస్తుందని హామీ ఇ చ్చారు. ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు చోటు చేసు కోకుండా ఉండడానికి ఫ్లాగ్ మార్చ్ ల నిర్వహణ జరుగు తుందని తెలిపారు. ఎన్నికల రోజు 200 మీటర్లు 100 మీట ర్ల పరిధిలో గుమ్మిగుడి ఉండవ ద్దని సూచించారు. సోషల్ మీ డియాలో రెచ్చగొట్టే విధంగా వాక్యాలు చేయవద్దని, యువ త భవిష్యత్తును దృష్టిలో ఉం చుకొని సోషల్ మీడియా విని యోగం చేయాలని సూచించా రు. ఎన్నికల సందర్భంగా అను మతులు లేని ర్యాలీలను సభ లను నిర్వహించరాదని, విజ యోత్సవ ర్యాలీలలో టపాకా యల పేల్చవద్దని తెలిపారు. ప్రశాంతమైన ఎన్నికలకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జర గడానికి ప్రజలందరూ సహక రించాలని తెలిపారు. ఎలాంటి సమాచారం ఉన్న డయల్100 ద్వారా తెలియజేయాలని తెలి పారు. అక్రమ మద్యం, నగదు, బహుమతులు లాంటి సమా చారం ఉంటే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలి యజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీని వాస్, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ పట్టణ సి ఐలు బి సునీల్ కుమార్, కె నా గరాజు, ప్రేమ్ కుమార్, బి ప్రణ య్ కుమార్, కె స్వామి, ఎస్ఐ లు అశోక్, నాగనాథ్, రమ్య, విష్ణువర్ధన్, మధు కృష్ణ, రిజ ర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం హాయం లోనే ఆదిలాబాద్ అభివృద్ధి

**అభివృద్ధి ని చూసి ఓటు వే యండి మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి):** గత కెసిఆర్ హయాంలోని బి ఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే పట్టణాలు అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందాయని మాజీ మం త్రి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్య క్షుడు జోగు రామన్న అన్నారు. బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అభి వృద్ధికి గత పదేండ్ల కాలంలోబి ఆర్ ఎస్ ప్రభుత్వం కోట్లాది రూ పాయల నిధులను వెచ్చిందని, అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒ క్కరు మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థు లను భారి మెజారిటీ తో గెలి పించాలని మాజీమంత్రి జోగు రామన్న పిలుపు నిచ్చారు. గు రువారం బి ఆర్ ఎస్ అభ్యర్థ లు వార్డ్ 14 ఆత్రం వెంకటేష్, 43 జంగిలి ప్రశాంత్, 49. వె నుగంటి ప్రకాష్.48 గౌతమి, 44 కోరెడ్డి ప్రవీణ్, తరపున ఆ యన ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఓటర్ మహర్షి లను ఆప్యాయంగా పలకరిస్తూ ప్ర చారాన్ని కొనసాగించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో అమలు చేసిన అభివృద్ధి, సం క్షేమ పథకాలను వివరిస్తూ ప్ర చారంలో ముందుకు సాగారని అన్నారు .ఈ మేరకు మాజీ మంత్రి జోగు రామన్న మాట్లా డుతూ కాంగ్రెస్, బీజేపీ ప్రభు త్వాలు ఆదిలాబాద్ పట్టనాభి వృద్ధికి చేసిందేమీ లేదని, ము న్సిపల్ ఎన్నికల్లో రెండు పార్టీ లకు తగిన గుణపాఠం చెప్పా ల్సిన అవసరముందన్నారు. ఆదిలాబాద్ పట్టనాభివృద్ధికి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం కో ట్లాది రూపాయల నిధులను వెచ్చించిందని పేర్కొన్నారు. పట్టణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐటీ టవర్ నిర్మాణం చేపట్టామని, స్థానిక యువత కు అన్ని విధాలా అండగా నిలి చామని గుర్తు చేశారు. అన్ని కుల సంఘాలకు కార్పొరేషన్ భవనాలు నేర్పిస్తామని బూట కపు హామీ ఇచ్చారన్నారు, మ హిళలకు అందాల్సిన 2500 పెన్షన్, ప్రభుత్వం ఏర్పడినప్ప టి నుండి ఇప్పటి వరకు బాకీ పడ్డారన్నారు. బిఆర్ ఎస్ పార్టీ హయంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ ఎస్ అభ్యర్థు లను భారి మెజారిటీ తో గెలి పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ముక్కెర ప్ర భాకర్. నొముల సంతోష్. నూ తుల మహేందర్ రెడ్డి, బుట్టి శివ తదితరులు పాల్గున్నారు.

